# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 8, అక్టోబర్, 2022 | 16 పేజీలు


## రామప్పను దర్శించుకున్న మంత్రి సత్యవతి రాథోడ్



16లో..

# వన్యప్రాణుల వధ షరామామూలే

- వేటగాళ్ల ఉచ్చులో వన్యప్రాణులు..?
- కాపరం బీట్ పరిధిలో వేటగాళ్ల హల్చల్
- అటవీ అధికారుల పర్యవేక్షణ కరువు..!
- మృత్యువాత పడుతున్న వన్యప్రాణులు
- డబ్బు సంపాదన కోసం అక్రమమార్గం

మల్హర్‌రావు, ప్రభాతవార్త: అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లేని మూలంగా వేటగాళ్లు హల్చల్ చేస్తున్నారు. వీరి నిర్లక్ష్యం మూలంగా అరుదైన వన్యమృగాలు అడవిలో అంతరించి పోతున్నాయి. వేటగాళ్లు సన్నటి వైర్లతో పాటు విద్యుత్‌తో అడవికి సమీపంలోని చెరువులు, కుంటలు ఉన్న ప్రాంతాలను ఎంచుకున్న వేటగాళ్ల ఉచ్చులు బిగించి నీటికోసం వచ్చే వన్యప్రాణులను బలి తీసుకుంటున్నారు. గత కొద్ది కాలంగా నిత్యం వన్యప్రాణులను వధించి భూపాలపల్లి, పరకాల, వరంగల్ లాంటి పట్టణ ప్రాంతాల్లో విక్రయిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.





2 లో..

# ఓటుకు 40వేలు పంపిణీకి టీఆర్ఎస్ సిద్ధం

## ఆరోపించిన బండి సంజయ్



హన్మకొండ, ప్రభాతవార్త

బిజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మునుగోడు ఉప ఎన్నికలో ఓటుకు రూ.40వేలు పంచేందుకు టీఆర్ఎస్ సిద్ధమైందని ఆరోపించారు. అధికార బలంతో కేసీఆర్ పోలీసు యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. హన్మకొండలోని అభిరామ్ గార్డెన్‌లో శుక్రవారం జరిగిన ఏబీవీపీ మాజీ రాష్ట్రష అధ్యక్షులు గుజ్జల నర్సయ్య సంస్మరణ సభలో ఆయన పాల్గొన్నారు. గుజ్జల నర్సయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

2లో..

# అద్దెభవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు



2 లో..

- ప్రభుత్వాలు, పాలకులు మారినా వీడని నిర్లక్ష్యం
- పక్కాభవనాలు లేక ఇబ్బందులు

# గోదావరిలో ఇద్దరు గల్లంతు

- గల్లంతైన ఇద్దరిలో వినోద్ మృతదేహం లభ్యం
- మరొకరి కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలు
- దుర్గమాత నిమజ్జనంకు వచ్చి విగత జీవులైన యువకులు



2 లో..



మహదేవపూర్, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల త్రివేణి సంగమ గోదావరి నదిలో ఇద్దరు యువకులు గ్లంతైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. హైదరాబాద్ రాంనగర్‌కు చెందిన వినోద్, పవన్‌లు దుర్గమాత నిమజ్జనం కోసం అందరితో వచ్చి త్రివేణి సంగమ గోదావరి నదిలో ప్రమాదవశాత్తు గల్లంతయ్యారు.

# వన్యప్రాణుల వధ షరామామూలే

(మొదటి పేజీ తరువాయి..)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలకేంద్రమైన తాడిచర్ల ఆమ్లెట్ గ్రామమైన కాపురం బీట్ పరిధిలో వన్యప్రాణులు వేటగాళ్ల ఉచ్చులో బలవుతున్నాయి. మండలంలోని కొయ్యూరు రేంజ్ పరిధిలో గల కాపురం బీట్ పరిధిలో అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లేని మూలంగా వేటగాళ్లు హల్చల్ చేస్తున్నారు. వీరి నిర్లక్ష్యం మూలంగా అరుదైన వన్యమృగాలు అడవిలో అంతరించి పోతున్నాయి. వేటగాళ్లు సన్నటి వైర్లతో పాటు విద్యుత్‌తో అడవికి సమీపంలోని చెరువులు, కుంటలు ఉన్న ప్రాంతాలను ఎంచుకున్న వేటగాళ్ల ఉచ్చులు బిగించి నీటికోసం వచ్చే వన్యప్రాణులను బలి తీసుకుంటున్నారు. కాగా శుక్రవారం ఉదయం కాపురం పరిధిలో వేటగాళ్లు ఓ వన్యప్రాణి(కొండగొర్రె)ను బ్యాటరీ లైట్లు, పదునైన బరిసెతో వేటాడి చంపి మాంసాన్ని విక్రయించినట్లు ఊరంతా దావనంలా వ్యాపించింది. ఇంత జరుగుతున్నా సంబంధిల అటవీ అధికారులకు విషయం చేరకపోవడం గమనార్హం. అటవీ మాంసానికి మంచి డిమాండ్ ఉండడంతో వేటగాళ్లు డబ్బు సంపాదన కోసం ఈవృత్తిని ఎంచుకొని వన్యప్రాణులను బలి తీసుకుంటున్నారు. ముఖ్యంగా కాపురం బీట్ పరిధిలో గత కొద్ది కాలంగా నిత్యం వన్యప్రాణులను వధించి భూపాలపల్లి, పరకాల, వరంగల్‌లాంటి పట్టణ ప్రాంతాల్లో విక్రయిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అటవీ అధికారులు నిర్లక్ష్యం వీడి వేటగాళ్లపై అటవీ చట్టం ప్రకారం చర్యలు చేపట్టాలని అదేవిధంగా వన్యప్రాణులను కాపాడాలని జంతు ప్రేమికులు, పలువురు కోరుతున్నారు.

# గోదావరిలో ఇద్దరు యువకుల గల్లంతు

(మొదటి పేజీ తరువాయి..)

సుదూర ప్రాంతమై హైదరాబాద్ రాంనగర్‌కు చెందిన జై దుర్గాభవాని కమిటీ వారు దుర్గమాత ఉత్సవ విగ్రహాన్ని నిమజ్జనం చేయడానికి కాళేశ్వరం తీసుకువచ్చారు. కాగా గోదావరిలో పుణ్యస్నానాలు చేస్తుండగా ప్రమావవాత్తు మునిగిపోయి విగత జీవులైన సంఘటన కాళేశ్వరంలో చోటుచేసుకుంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు గోదావరి ప్రాంతానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు. కాళేశ్వరం పోలీసులు జాలరుతో గాలింపు చర్యలు చేపట్టగా కొండ్లకోయ వినోద్ కుమార్(19) మృతదేహం లభ్యం కాగా వెలికి తీశారు. బోర్ల పవన్(21) కోసం గాలింపు చర్యలు చేపట్టినా కానీ లభ్యం కాలేదు. చీకటి కావడంతో జాలరులు గాలింపు చర్యలను నిలిపవేశారు. పవన్ ఆచూకి కోసం నేడు ఉదయం మళ్లీ గాలింపు చర్యలు చేపడుతామని పోలీసులు తెలిపారు. కాగా సంఘటన స్థలాన్ని కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోన్ రెడ్డి పరిశీలించారు. వినోద్ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం మహదేవపూర్‌లోని సామాజిక ఆసుపత్రికి తరలించారు. దీంతో గోదావరి తీరం ఇద్దరు యువకుల సంఘటనతో శోకసంద్రంలో మునిగిపోయింది. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాళేశ్వరం ఎస్ఐ లక్ష్మణ్ రావు తెలిపారు.

# 10న జరిగే స్క్రీనింగ్‌టెస్ట్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

## -ఐటిడిఏ ఏపీవో (జనరల్) డేవిడ్‌రాజ్

**భద్రాచలం(ఐటిడిఏ), ప్రభాతవార్త :** భద్రాద్రికొత్తగూడెం మరియు ఖమ్మంజిల్లాలో గల గిరిజన సంక్షేమ గురుకుల నవీకరణ చెందిన జూనియర్ కళాశాలలో, పార్ట్‌టైం జేఎల్‌ఎస్ ఉద్యోగాల భర్తీగాను, ఈ నెల 10వ తారీఖున స్క్రీనింగ్ టెస్ట్ చాలా పకడ్బందీగా నిర్వహించాలని, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) మరియుఇంచార్జ్ ఆర్‌సీవో (గురుకులం) డేవిడ్‌రాజ్ సంబంధింత ప్రిన్సిపాల్‌లకు ఆదేశించారు శుక్రవారం తన ఛాంబర్ నుండి పరీక్షలు జరిగే కేంద్రాలకు సంబంధించిన ప్రిన్సిపాల్‌లతో ఆయన జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్‌పోట్రు ఆదేశాల మేరకు పరీక్షలు జరిగే కేంద్రాలలోని ప్రిన్సిపాల్‌లకు ప్రత్యేక ఆదేశాలతో వారికి సూచనలు ఇస్తూ, స్క్రీనింగ్ టెస్ట్ జరిగే పరీక్షా కేంద్రాలలో సంబంధిత ప్రిన్సిపాల్‌లు కేవలం అభ్యర్థులను మాత్రమే పరీక్షా కేంద్రాలలోకి అనుమతించాలని, ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక అబ్జర్వర్‌ను నియమించడం జరిగిందని, వారే పరీక్షా కేంద్రాలలో ప్రశ్నాపత్రాలు అందిస్తారని ఆయన అన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సిబ్బంది కానీ, ఇతరులు ఎవరిని లోపలికి అనుమతించకూడదని, అలాగే పరీక్షా కేంద్రాలలో అభ్యర్థులు సెల్‌ఫోన్‌లు కానీ,



చేతి గడియారాలు కానీ, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు ఏవీ అనుమతించకూడదని, దానికి సంబంధిత ప్రిన్సిపాల్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. పరీక్షలు ఒంటిగంట నుండి రెండు గంటల వరకు మాత్రమే ఉంటుందని, అభ్యర్థులు సమయపాలన పాటించి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ఆయన అన్నారు. ఈ పరీక్షలు జరుగు కేంద్రాలు టిటిడబ్ల్యూయు ఆర్‌జేసీ (బాలికలు) భద్రాచలం అలాగే గుండాల లో అప్లై చేసుకున్న అబ్యర్థులు టీటీడబ్ల్యూ ఆర్‌జేసీ (బాలికలు సుదిమాలలో పరీక్షలు రాయాలని, అదేవిదంగా టిటిడబ్ల్యూయుఆర్‌జేసీ (బాలురు) కిన్నెరసాని, దమ్మపేట, ఎస్‌వోఈ ఖమ్మం నందు పరీక్షలు జరుగుతాయని ఆయన తెలుపుతూ, సంబందిత ప్రిన్సిపాల్‌లు ఎటువంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా చాలా శ్రద్ధ తీసుకుని స్క్రీనింగ్ టెస్ట్ పరీక్ష విజయవంతం అవ్వడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకులం సెల్‌ఏవో నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 10న పార్ట్‌టైం లెక్చరర్‌ల భర్తీకి స్కీనింగ్ టెస్ట్

**భద్రాచలం(ఐటిడిఏ), ప్రభాతవార్త :** గిరిజన గురుకుల కళాశాలలో పార్ట్‌టైం లెక్చరర్స్ పోస్టుల భర్తీ కోసం భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 10న భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమ వెంట ధరఖాస్తు రిసిప్ట్‌తో పాటు ఏదైనా గుర్తింపు కార్డు తీసుకుని పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని సూచించారు. ఈ నెల 10వ తేదీ మధ్యాహ్నం 1 గంట నుండి రెండు గంటల వరకు స్క్రీనింగ్ జరుగుతుందని తెలిపారు. ఈ విషయాన్ని భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో ధరఖాస్తు చేసుకున్న గమనించి సకాలంలో పరీక్షకు హాజరుకావాలని కోరారు.

# మంచినీటి సరఫరాపై మేయర్ సమీక్ష



**కార్పొరేషన్ అక్టోబర్7 ప్రభాతవార్త:** ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మంచి నీటి సరఫరాపై నగర మేయర్ పునుకొల్లు నీరజ సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్పొరేషన్ పరిధిలో గల 60 డివిజన్లపై సమీక్ష నిర్వహించారు. లైన్‌మెన్‌లు బాధ్యతగా నీటి సప్లై చూసుకోవాలని అన్నారు. నీటి సప్లై రాత్రి సమయంలో వదలకుండా, ప్రజలకు ఇబ్బంది కలగకుండా మంచినీటి సరఫ రా ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు వదలాలన్నారు. నీరు వృధాగా పోకుండా సయాన్ని కుదింపు చేసుకొని సప్లై ఇవ్వా లన్నా రు. లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మ తులు చేసుకోవాలని, మంచినీటి సప్లై అందరికి అందే విధంగా చూసుకోవలని, పాత కలెక్షనున ఉన్న ప్రాంతంలో కొత్త కలెక్షన్లను ఇచ్చి పాత కలెక్షన్‌ను తొలగించాలని అన్నారు.బజార్ పంపు లను పూర్తిగా డమ్మీ చేయాలని అన్నారు. సమా వేశం లో పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రంజిత్, ఇఇ కృష్ణ లాల్, డిఈఈలు, ఏఈలు, లైన్‌మెన్‌లు పాల్గొన్నారు.

# ఓటుకు 40వేలు పంపిణీకి టీఆర్ఎస్ సిద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీల్చేందుకు టీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి కుట్ర చేస్తున్నాయని బండి సంజయ్ విమర్శించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా బిజేపీ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తాగి తందనాలు ఆడటానికే రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు మునుగోడులో మకాం వేస్తున్నారని బండి సంజయ్ దుయ్యబట్టారు.

# అద్దెభవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు

**శాయంపేట, అక్టోబరు 7, ప్రభాతవార్త:**

అద్దె భవనాలు.. అరకొర సౌకర్యాలు.. ఇరుకు గదులు.. ఆటస్థలాలు కరువు.. ఇటువంటి అసౌకర్యాల నడుమ శాయంపేట మండలంలోని 58అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ కొనసాగుతోంది. సొంత భవనాలు లేకపోవడం.. ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా కొన్నిచోట్ల నిర్మాణాలకు మోక్షం లభించడంలేదు. అద్దెభవనాల్లో సరైన సదుపాయాలు లేకపోవడంతో పిల్లలు, గర్భిణీలు, బాలింతలు అసౌకర్యానికి గురవుతున్నారు. మండలకేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు సొంతభవనాలు లేకపోవడంతో అరకొరసౌకర్యాల నడుమ కొనసాగుతున్నాయి. అద్దెభవనాలోల కేంద్రాలను నిర్వహించడంవల్ల తమపిల్లలకు ఇక్కడ అనుకూలంగా ఉండడం లేదంటూ వారి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. దీంతో చాలామంది పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించేందుకు ఆసక్తి చూపించడం లేదు. మండలంలో అంగన్‌వాడీకేంద్రాలు, పక్కాభవనాలు ఎనిమిది ఉండగా, 20కేంద్రాల్లో ఆయా గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో ఒకగది తీసుకుని కేంద్రాలు నిర్వహిస్తున్నారు. ఇక 30కేంద్రాలు అద్దెభవనాల్లో అసౌకర్యాల నడుమ కొనసాగుతున్నాయి. ప్రభుత్వం స్త్రీ, శిశుసంక్షేమ శాఖ ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నప్పటికీ వాటిని అందించే కేంద్రాల్లో మాత్రం సౌకర్యాలు అరకొరగానే ఉన్నాయి. పిల్లలకు పౌష్టికాహారంతో పాటు చదువుచెప్పడం, ఆటలు ఆడించడం, నిద్రపుచ్చడం వంటివి చేయాల్సి ఉంటుంది. ఐతే అద్దెభవనాల్లోనే అత్యధిక కేంద్రాలు ఉండడంతో కేంరదాల నిర్వహణ ఇబ్బందికరంగా మారింది. అద్దెభవనాల్లో నిర్వహించే కేంద్రాలకు భవనం చుట్టుపక్కల ఖాళీ ప్రదేశం లేకపోవడం, చిన్నచిన్న ఇరుకుగదులు కావడంతో పిల్లలు ఉండలేని పరిస్థితి నెలకొంది. అద్దెభవనాలు కావడంతో అంగన్‌వాడీకే ంద్రాల్లో మంచినీరు కూడా దొరకని పరిస్థితి ఉంది. నీటివసతిలేక ఆయాలు కేంద్రం నుంచి బయటకు వెళ్లి తేవాల్సి వస్తుంది. భవనాలు మంజూరైనా మోక్షం లేదు. మండలంలోని గట్లకనిపర్తి గ్రామంలో గత పదిసంవత్సరాల క్రితం అంగన్‌వాడీ రెండవ సెంటర్‌కు మంజూరైన భవనం పనులు పూర్తిచేయకుండానే మధ్యలోనే పనులు వదిలేసి ఇప్పటివరకు అంగన్‌వాడీ వైపు కన్నెత్తికూడా చూసే నాయకుడు లేడని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా మారని అంగన్‌వాడీల పరిస్థితి ఏమిటని గ్రామ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. కొన్నిచోట్ల ప్రభుత్వ పాఠశాలలో అంగన్‌వాడీ సెంటర్లో నిర్వహిస్తున్న టీచర్లకు ఆయాలు పాఠశాలలనుంచి ఖాళీచేయాలని ప్రభుత్వం ప్రజాప్రతినిధులు అనేక ఇబ్బందులు పెడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అద్దెభవనాల్లో నిర్వహించే అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం భవనాలు మంజూరు చేసినప్పటికీ వాటిని నిర్మించేందుకు మోక్షం కలగడంలేదనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ప్రతీ కేంద్రాన్ని ప్రాథమిక పాఠశాల ఆవరణలోనే కేంద్రం భవనాన్ని నిర్మించాలని స్త్రీ,శిశుసంక్షేమ శాఖ నిర్ణయించింది. ప్రభుత్వం సైతం ప్రాథమిక పాఠశాలల్లోనే అంగన్‌వాడీ కేంద్రాల నిర్మించాలని సూచించి ఉపాధిహామీ కింద కొన్ని, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా మరికొన్ని నిధులను విడుదల చేసింది. ఐతే పలుకారణాలతో పాఠశాలల్లో భవనాలను నిర్మించలేకపోవడం కొసమెరుపు.

# వైరాలో చేనేత హస్తకళా ప్రదర్శన అమ్మకాలు

**వైరా,అక్టోబర్07,ప్రభాతవార్త:**

వైరా ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో చేనేత వస్త్ర కళా ప్రదర్శన, అమ్మకాలు దీపావళి పండుగ పురస్కరించుకొని 7వ తారీఖరు నుండి 13వ తారీఖరు వరకు ప్రతిరోజు ఉదయం 9గంటల నుండి రాత్రి 9గంటల వరకు అమ్మకాలు ఉంటాయని మేనేజర్ తెలిపారు. హస్తకళలు ప్రదర్శనను సర్కిల్ ఇన్స్‌పెక్టర్ తాటిపాముల సురేష్, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు అమ్మకాలను ప్రారంబించారు. హస్తకళ ప్రదర్శన అమ్మకాల్లో ప్రపంచ ప్రఖ్యాతిగాంంచిన బెంగాలి కాటన్ చీరలు, గుజరాత్ సారీస్, కాటన్ శారీస్ మంగళగిరి డ్రస్ మెటీరియల్స్, కరీంనగర్ టవల్స్, లుంగీలు, రాజస్థాన్ బెడ్ దివాగన్‌గా, సెట్స్ సోఫా కవర్స్, ఖాది షర్ట్స్ ఆర్టిఫిషియల్ జ్యువలరీ, హైదరాబాద్ ముత్యాలు, లేడీస్ టాప్స్ లెగ్గింగ్స్, జ్యూట్ బాక్స్ కాటన్ షర్ట్ నైట్ పాయింట్స్, నైటీలు అన్నిరకాల పుస్తకాలు, చిల్డ్రన్స్ టాయ్స్ సారంగపూర్ ఫుడ్ ఐటమ్స్, వన్ గ్రామ్ గోల్డ్ జైపూర్, టాప్స్ మిడ్డీస్, కిచెన్ వేరే, ఇమిటేషన్ జ్యూవలరీ ఐటమ్స్ ఉంటాయని మేనేజర్ గౌతమ్‌కుమార్ తెలిపారు. ఉత్పత్తి ధరలకే అమ్మకాలు ఉంటాయని అన్నారు. సెలవు రోజుల్లో కూడా అమ్మకాలు ఉంటాయని, ప్రవేశం ఉచితంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరాకుల వికాస్‌కుమార్, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

# అనుమానం నెపంతో... భర్త చేతిలో భార్య హతం

**అమీనాబాద్‌లో వెలుగు చూసిన ఘటన**

**పోలీసుల అదుపులో నిందితులు..?**



*చెన్నారావుపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త*

వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతో కట్టుకున్న భార్య భర్త చేతిలో హతమైన సంఘటన మండలంలోని అమీనాబాద్ గ్రామంలో శుక్రవారం ఉదయం వెలుగుచూసింది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన జన్ను అరుణ(38) గ్రామంలో ఆశా కార్యకర్తగా పనిచేస్తుంది. ఈమె భర్త నరేష్ ఇదే గ్రామంలో గ్రామీణ వైద్యుడిగా కొనసాగుతున్నారు. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. కాగా గత కొంత కాలంగా ఇరువురి



మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయని స్థానికులు పేర్కొన్నారు. భార్య మరొకరితో వివాహేతర సంబంధం కొనసాగిస్తుందని భర్త అనుమానించే వాడన్నారు. ఇదే విషయంపై పలుమార్లు గొడవలు సైతం జరిగాయన్నారు. కాగా సద్దుల బతుకమ్మ పండుగ కోసం అరుణ సమీపంలోని తల్లిగారి ఊరైన ముగ్ధంపురం గ్రామానికి వెళ్లిందన్నారు. తిరిగి గురువారం సాయంత్రం ఇంటికి చేరుకుందన్నారు. ప్రవర్తన మార్చుకోవాలని హెచ్చరించినా భార్య తన మాట వినడం లేదని అనుమానంతో క్షణికావేశానికి లోనైన భర్త అదే రాత్రి ఇంట్లో పడుకున్న భార్యపై భలంగా కొట్టాడన్నారు. తల పగిలి రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మృతిచెందిందన్నారు.



**భర్తే హంతకుడు....**

కాగా విషయం తెలుసుకున్న ముగ్ధంపురం గ్రామానికి చెందిన మృతురాలి తల్లిదండ్రులు, బంధువులు గ్రామానికి చేరుకున్నారు. అన్యం పున్యం తెలియని తన కూతురిని పెట్టుకున్నాడన్నారు. ఆశాకార్యకర్తగా పనిచేస్తూ గ్రామంలో వైద్య సేవలందిస్తుందని ఓర్వలేకనే భర్త ఈ పాపానికి ఒడిగట్టాడని వారు శాపనార్థాలు పెట్టారు. ఇందుకు బాధ్యుడిని కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు.

**ఘటన స్థలానికి చేరు కున్న పోలీసులు....**

కాగా సమాచారం అందుకున్న వెంటనే నెక్కొండ సిఐ హథీరామ్‌తో పాటు ఎస్‌ఐలు మహేందర్, నెక్కొండ ఎస్‌ఐ పర్వీనలు సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకున్నారు. హత్య జరిగిన ఘటనకు సంబందించి వివరాలు సేకరించారు. అనంతరం మృతురాలి తండ్రి కోడూరి కట్టయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం తరళించడం జరిగిందని ఎస్‌ఐ పేర్కొన్నారు. కాగా భార్య మృతికి కారకుడైన భర్త నరేష పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలుస్తుంది.

## పలు షాపుల్లో చోరికి యత్నం

*చెన్నారావుపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త*

పలు షాపుల్లో కొంత మంది వ్యక్తులు చోరికి యత్నించిన సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో శుక్రవారం ఉదయం వెలుగు చూసింది. బాదిత కథనం మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు గురువారం అర్ధరాత్రి చెన్నారావుపేటలోని ఉప్పరపల్లి రోడ్డులో ఉన్న తెలంగాణ చికెన్ సెంటర్‌లో చొరపడ్డారన్నారు. అలాగే పక్కనే ఉన్న మహ్మద్ వసీం పాన్‌షాపులో చోరికి యత్నించారన్నారు. బస్టాండు సెంటర్‌లో ఉన్న తిరుతం రాజు హోటల్‌లో వెనుకనుండి చొరబడి గల్లా పెట్టెను ఎత్తుకెళ్లారన్నారు. దీని మూలంగా కొంత నగదు అపహరణకు గురైందన్నారు. పండుగ ముగిసాక వరుసగా సమీపంలోని మూడు షాపుల్లో దొంగతనాలు జరగడం స్థానికులను భయాందోళనలకు గురి చేస్తోంది. రాత్రి పూట బందోబస్తు చేపట్టాల్సిన పోలీసులు అందుబాటులో లేకపోవడం దొంగతనాలకు దారి తీస్తుందంటున్నారు. ఇప్పటికైనా పోలీసులు ఇలాంటి వాటిపై దృష్టి పెట్టి తగిన బందోబస్తు ఏర్పాటు చేసి బాధ్యులను పట్టుకునేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ర్యాపిడ్ ఫివర్ సర్వే

*మణుగూరురూరల్, ప్రభాతవార్త, అక్టోబర్7:*



మణుగూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం వైద్యసిబ్బంది భగత్‌సింగ్‌నగర్‌లో ర్యాపిడ్‌ఫివర్ సర్వే నిర్వహించారు. అనంతరం డెంగ్యూ, మలేరియా జ్వరాలపై అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు రామ్‌ప్రసాద్, రామలక్ష్మి, రమణ, నర్సమ్మ పాల్గొన్నారు.

## మునుగోడులో మణుగూరు బీజేపీ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్7:*



మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మణుగూరు మండల బీజేపీ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు ఆధ్వర్యంలో శుక్రవారం నారాయణపురం మండలంలో ఇంటింటి ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు.

## కాంట్రాక్టు కార్మికులకు సీఎంపీఎఫ్ పాసుపుస్తకాలు అందజేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్7:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కాంట్రాక్టు కార్మికులకు రెండు సంవత్సరాల సంబంధించిన సీఎంపీఎఫ్ పాసుపుస్తకాలు అందజేయాలని కోరుతూ శుక్రవారం ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్‌కు గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నాసర్‌పాషా ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.మంగీలాల్, సంజీవరావు, వెంకటేశ్వర్లు, భద్రం, సాంబ తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## బైక్ అదుపుతప్పి లోయలోపడి వ్యక్తిమృతి.. మరొకరికి తీవ్రగాయాలు

*శాయంపేట, అక్టోబరు 7, ప్రభాతవార్త:*

ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి లోయలోపడిపోగా బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరిలో ఒకరు మృతిచెందగా, మరొకరు తీవ్రంగా గాయపడిన సంఘటన శాయంపేట మండలం పత్తిపాక గ్రామశివారులోని బ్రిడ్జివద్ద గురువారం రాత్రి జరిగింది. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. పరకాలకు చెందిన రేణికుంట్ల వంశీ (20) యువకుడు పల్సర్ బైక్‌పై ప్రగతిసింగారంలో ఉన్న తన స్నేహితుడి వద్దకు వచ్చి తీసుకుని తిరిగి పరకాల కు వెళ్లుతుండగా రాత్రి సమయం కావడంతో పత్తిపాక గ్రామశివారులో ఉన్న చిన్నబ్రిడ్జివద్ద బైక్ అదుపుతప్పడంతో ప్రమాదవశాత్తు లోయలోపడిపోగా రేణికుంట్ల వంశీ తీవ్రగాయాలతో అక్కడికక్కడే దుర్మరణం పాలుకాగా, వెనుక కూర్చున్న బొట్లరేవంత్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికులు గమనించి వారిని చికిత్సనిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం వంశీ తండ్రి మల్లయ్య పోలీసులకు ఫిర్యాదుచేయగా ఏఎస్ఐ సమ్మలాల్ కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

*టేకుమట్ల, అక్టోబర్ 07, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెంకట్రావుపల్లి (బి) గ్రామానికి చెందిన అంకల్ల కుమారస్వామి (48) అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు టేకుమట్ల ఎస్సై చల్లరాజు తెలిపారు. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం కుమారస్వామి గత కొన్ని రోజులుగా మతిస్థిమితం కోల్పోయి ఇబ్బంది పడుతూ ఉండేవాడని, శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని, మృతిడి భార్య రామాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు. కాగా సర్పంచ్ నేరెళ్ల శ్రీనివాస్, ఎంపిటిసి పెరుమళ్ళ చంద్రకళ మొగిలి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి పార్థివ దేహాన్ని సందర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఆర్టీసీబస్‌లో పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను ప్రయాణికునికి అందజేత

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్7:*



మణుగూరు ఆర్టీసీ డిపోకు చెందిన బస్‌లో దొరికిన సెల్‌ఫోన్‌ను డ్రైవర్ డిపోమేనేజర్‌కు బి.శ్రీనివాసరావుకు అందజేయగా వెంటనే సంబంధిత ప్రయాణికున్ని గుర్తించి శుక్రవారం సెల్‌ఫోన్‌ను అందజేశారు. బస్సులో సెల్‌ఫోన్ పోగొట్టుకున్న ప్రయాణికుడు అజయ్‌శివశంకర్‌కు ఫోన్ అందజేసినట్లు డిపో మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, భాష, పీవీరెడ్డి, ఎంపీ.రావు తదితరులు పాల్గొన్నారు.




# అందలమెక్కించిన పార్టీకి ద్రోహం, మొలూరి ఆరోపణలు సిగ్గుచేటు

## బీఆర్ఎస్ నేతలు

పరకాల, అక్టోబర్ 7, ప్రభాతవార్త

సామాన్యుడుని ఎమ్మెల్యే చేసి అందలమెక్కించిన బిఆర్ఎఉస్ పార్టీకి మొలుగూరి బిక్షపతి ద్రోహం చేయడం సిగ్గుచేటని పరకాల పట్టణ బిఆర్ఎస్ నాయకుడు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీని వీడి బిజెపి గూటికి చేరిన మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఒక సామాన్య కార్యకర్త అని ముఖ్యమంత్రి కేసిఆర్ అక్కున చేర్చుకొని ఎమ్మెల్యేగా చేయడంతో పాటు జడ్పివైస్‌చైర్మన్ పదవులు కట్టబెట్టినా పార్టీపై దుష్ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. బిక్షపతి మాట్లాడిన మాటలు సరైనవి కావన్నారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నియోజకవర్గంలో నిర్వహించిన ప్రతీ కార్యక్రమానికి బిక్షపతిని ఆహ్వానించారని, వారిని ఆహ్వానించిన ప్రతి సందర్భంలో ధర్మారెడ్డి సముచిత గౌరవం అందించారని తెలిపారు. ధర్మారెడ్డి శాసన సభ్యులుగా 8 ఏళ్లలో నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి జరుగుతుంటే వారి కంటికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. బిజెపి పన్నిన కుట్రలో భాగంగా పరకాల నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకోవడంతో పన్నిన పన్నాగంలో మొలుగూరిని ఒక పావుగా వాడుకుంటారన్నారు. మొలుగూరి బిక్షపతి స్వప్రయోజనాల కోసమే బిజెపిలో చేరుతున్నారని, బిక్షపతి స్వప్రయోజనాల కోసమే



బిజెపిలో చేరుతున్నారని, బీసీ బొడ్డను అని చెప్పుకోవడం తప్ప ఇంత వరకు బీసలకు చేసిందేమి లేదన్నారు. టిఆర్ఎస్‌తోనే బిక్షపతికి గుర్తింపు వచ్చిందన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు ముఖ్యమంత్రి కేసిఆర్ పెద్దపీట వేశారన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన బిక్షపతి నియోజకవర్గానికి, పార్టీకి ఒరగబెట్టింది ఏమి లేదని, నమ్మి గెలిపించినందుకు పార్టీకి ప్రజలకు తీరని ద్రోహం చేస్తే సహించేది లేదన్నారు. స్వలాభం, స్వప్రయోజనాల కోసమే పార్టీని వీడారని వారి వెంట ఒక్క నాయకుడు కూడా నడవకపోవడం వారి బలమెంటో తెలియజేస్తుందని, ఎప్పటికి పరకాల నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ కంచుకోట అని ఎంతమంది ఎన్నిక కుట్రలు చేసినా దుర్మార్గపు రాజకీయాలు చేసినా నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీకి తప్పా వేరే వారికి స్థానం లేదన్నారు. దర్మారెడ్డి నాయకత్వంలో మెగా టెక్స్‌టైల్ పార్క్, మున్సిపాలిటి అభివృద్ధి కోట్ల రూపాయలతో రోడ్లు, బ్రిడ్జీలు అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, అభివృద్ధి పనులు పూర్తయితే నియోజకవర్గంలో విపక్షాలకు నూకలు కూడా దొరకవని, చిల్లర రాజకీయాలు తెరలేపారన్నారు. రానున్న రోజుల్లో ప్రజలే వారికి బుద్ధి చెబుతారని, ఎమ్మెల్యే నాయకత్వంలో వచ్చే ఏడాది కాలంలో రూపురేఖలు మారనున్నాయని, ఆయన నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందడంలో ఎలాంటి సందేహం లేదని తెలిపారు. ఎమ్మెల్యేపై దుష్ప్రచారం మానుకోవాలని, నీతి నిజాయితికి మారుపేరుగా ఉంటూ నియోజకవర్గంలో గత ఎనిమిది సంవత్సరాల పాలనలో కుల మతాలకు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం మానుకోవాలని హితువు పలికారు. ముమ్మాటికి పరకాల గడ్డ గులాభీ కంచుకోట అని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, సమన్వయ కమిటీ సభ్యులు దగ్గు విజేందర్‌రావు, చందుపట్ల రమణారెడ్డి, పావుశెట్టి వెంకటేశ్వర్లు, దళితబందు కోఆర్డినేటర్ సోదా రామకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు మడికొండ సంపత్‌కుమార్, ఒంటేరు సారయ్య, శనిగరపు రజిని నవీన్, మార్క ఉమాదేవి రఘుపతిగౌడ్, చందుపట్ల సుజాత సాయి, తిరుపతిరెడ్డి, గొర్రె స్రవంతి రాజు, నల్లెళ్ల జ్యోతి అనిల్‌కుమార్, పాలకుర్తి గోపి, బండి రాణి సదానందం, దామెర మొగిళి, శ్రీశైలం, జాఫర్ రిజ్వి తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేరాలి

## పరకాల అటర్‌టిసి డీయం కృష్ణమూర్తి

పరకాల, అక్టోబర్ 7, ప్రభాతవార్త



ప్రయాణికులు తమ గమ్యస్థానాలను సురక్షితంగా చేరాలని పరకాల డిపో మేనేజర్ కృష్ణమూర్తి అన్నారు. ఆర్టీసి సురక్షిత ప్రయాణ మాసం దసరా పండుగ సెలవులు అనంతరం ప్రయాణికుల తిరుగు ప్రయాణంలో భాగంగా పరకాల బస్టాండ్ ఆవరణంలో ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు జాగ్రతగా వెళ్లేలా జాగ్రత్తలు పాటించాలని అలాగే ప్రైవేటు వాహనాలు కాకుండా ఆర్టీసి బస్సులలో ప్రయాణించాలని అన్నారు. తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర సహ అధ్యక్షుడు కామిడి సతీష్‌రెడ్డి, సిబ్బంది రఘుపతి, యాకుబ్, బాపురావు, రవి, శ్రీను పాల్గొన్నారు.

# పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు సీతారాములు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని సారపాక ఐటీసీ ఫంక్షన్ హాల్ నందు గల్లా నాగభూషయ్య పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొని సన్మానించి భగవద్గీతను బహూకరించారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ .. క్రమశిక్షణ, పట్టుదల, ప్రశ్నించేతత్వం, యూనియన్ పట్ల అంకితభావం, ఆత్యాత్మిక భావాలు కలిగిన వక్తి గల్లా నాగభూషయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం వెంకటరెడ్డి, ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరి యారం పిచ్చిరెడ్డి, ఐటీసీ ఔఎన్‌టీయూసీ అధ్యక్షులు గోనె రామారావు, ఐఎన్‌టీయూసీ సభ్యులు బొడ్డు నర్సింహారావు, బొడ్డు నాగరాజు, సైదుబాబు, అఖిల భారత యాదవ మహాసభ యువజన అధ్యక్షులు గొడపర్తి రాంబాబు, దేగల ధర్మయ్య, వివిధ యూనియన్‌ల నాయకులు, కార్మికులు, బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం పీఏసీఎస్‌లో నూతన రుణాల పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం సహకార వ్యవసాయ పరపతి సంఘం (పిఏసీఎస్ )లో నూతన సభ్యులకు రుణాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం సొసైటీ చైర్మన్ కిలిమి ఎల్లారెడ్డి చేతులమీదుగా జరిగింది. సంఘంలో 300ల మంది రైతులకు డీసీసీబీ బ్యాంకు సేవింగ్ ఖాతాలో రైతులకు ఋణాలు జమ చేసినట్లు ఆయన తెలిపారు. గతంలో రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో రుణాలను చెల్లించి ప్రభుత్వం చెల్లించే వడ్డీ రాయితీని పొందవచ్చునని ఆయన రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సీఈవో ముత్తయ్య, కార్యాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

రాయపర్తి, అక్టోబర్ 7, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశానుసారం మండలంలోని రాయపర్తి ఆర్‌అండ్‌ఆర్ కాలనీ గ్రామాల్లో ఇటీవల వివాహాలు అయిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను ఎంపిపి జినుగు అనిమిరెడ్డి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసు_న్న ఏకైన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి కేసిఆర్ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, తెరాస మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, మండల పార్టీ ముఖ్య నాయకులు రామరావు, నర్సింహామూర్తి, మచ్చ



మధు, ఉపాధ్యక్షుడు ఎండి నయీమ్, సర్పంచ్‌లు గారె నర్సయ్య, చెడుపాక కుమారస్వామి, ఎంపిటిసిలు బిల్లా రాధిక సుభాష్‌రెడ్డి, ఐత రామ్‌చందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఉస్మాన్, ఐనవోలు దేవస్థాన డైరెక్టర్ చిన్నల ఉప్పలయ్య, కన్నెకంటి సత్యం, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, జగన్, మండల నాయకులు నాగపూరి సోమయ్య, చెడుపాక ఎల్లయ్య, పులిషన్‌రెడ్డి, యాకుబ్‌రెడ్డి, సర్వన్, మచ్చ శ్రావణ్, బల్లెం యాదగిరి, రవి తదితరులు పాల్గొన్నారు.

# అలుపెరగని శ్రామికుడు గల్లా నాగభూషయ్య

## -శ్రహక్రమశిక్షణే అవార్డుకి అర్హత

## -సన్మాన కార్యక్రమంలో పలువురు ప్రశంస

బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::

అలుపెరగని శ్రామికుడు గల్లా నాగభూషయ్య అని ఐటీసీ ఉన్నతాధికారులు పలు కార్మిక సంఘాల నాయకులు కొనియాడారు. మండల పరిధిలోని సారపాక ఐటీసీ ఫంక్షన్‌హాల్‌లో గురువారం టిఎన్‌టీయూసీ మిత్రపక్షాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉద్యోగ విరణ సన్మాన కార్యక్రమంలో ఆయనను ఘనంగ సన్మానించారు. ఈ సందర్భంగా ఐటీసీ ఉన్నతాధికారులు, ఐటీసీలోని పలు కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ .. శ్రమక్రమశిక్షణ కృషి పట్లుదల ఆయనకు శ్రమశక్తి అవార్డు రావడానికి మూల కారణమయ్యాయని ప్రశంసించారు. ఆది నుండి టీడీపీ వ్యవస్థాపకులు ఎన్‌టీఆర్‌ను ఆరాధిస్తూ బాలయ్యను అభిమానిస్తూ చంద్రబాబుకు జై




కొడుతూ ఒకే పార్టీ మాట ఒకే మాట నినాదంతో ఏ లాభాపేక్ష ఆశించకుండా నాటి నుండి నేటి వరకు నిబద్ధతతో ఉన్నారని తెలిపారు. నాగభూషయ్య మాత్రం నైతికతతో తాను నమ్మిన సిద్దాంతానికి లోబడి ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జీవోస్ రాష్ట్ర నాయకులు పోటు రంగారావు, టిఎన్‌టీయూసీ అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్, టిఎన్‌టీయూసీ మిత్రపక్ష వైఎస్సాఆర్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు టిఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి గాదె రామకోటిరెడ్డి, ఐటీసీ ఉన్నతాధికారులు శాంకిరణ్, సిద్ధార్థమహంతి, ఐటీసీ అడ్మినిస్ట్రేటివ్ అధికారి చెంగల్‌రావుతో పాటు పలువురు అధికారులు, ఐటీసీలోని పలు యూనియన్, కార్మిక సంఘాలు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజే జిల్లా కమిటీ ఎన్నిక

*హన్మకొండ, కలెక్టరేట్, అక్టోబర్ 7, ప్రభాతవార్త*



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజెయు) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్‌లు ఎన్నికయ్యారు. హన్మకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం టియుడబ్ల్యూజే జిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శితో పాటు కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి గుంటి విద్యాసాగర్ తెలిపారు. జిల్లా కోశాధికారిగా బి.పురుషోత్తం, ఉపాధ్యక్షులుగా సోమిడి అంజన్‌రావు, డా.పొడిశెట్టి విష్ణువర్ధన్, సీతారామ్‌రావు(సాయిరాం), ఎండి. నయీంపాషా, సహాయక కార్యదర్శులుగా ఎ.రంజిత్‌కుమార్, టి.జయపాల్‌రెడ్డి, గన్ను సంతోష్ కుమార్, ఎం.రాజ్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా దండు మోహన్, కొట్టె సుధాకర్, ముదిగిరి ఓదేలు, ఎండి. ఫజల్‌ఉర్ రహమాన్, టి.రవి, గడ్డం బాలరాజు, అంబటి విష్ణువర్ధన్, కే. ఆదిరెడ్డి, ఈ జగన్, ఎండి. ఖాదర్‌పాషా, ఏ. రామారావు, టి.రాజేందర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

# కాళీప్రసాద్‌కి అభినందనలు

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ కాళీ ప్రసాద్‌ని ప్రజా సంఘాల నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాళీ ప్రసాద్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో వైద్య ఆరోగ్య రంగాన్ని ప్రభుత్వ ప్రైవేటు రంగాల సహకారంతో పటిష్టం చేయటానికి ప్రభుత్వానికి సహకరిస్తామని పేదలకు మెరుగైన వైద్య సేవలు అందచటానికి అసోసియేషన్ ద్వారా పూర్తిగా సహకరిస్తామని తెలియజేశారు. ప్రభుత్వ రంగంలో వైద్య సేవలు మరింత మెరుగు పడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రొఫేసర్ కూరపాటి వెంకటనారాయణ, ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డా.తిరునహరి శేషు, బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అద్యక్షులు అంజన్‌రావు, బీసీ జాక్ రాష్ట్ర కన్వీనర్ దారబోయిన సతీష్ పాల్గొన్నారు.

# దీపావళి నాడు తెలంగాణ రక్షణ సమితి పార్టీని డిక్లేర్ చేస్తాం: నరాల

*కొత్తగూడెం అర్బన్, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రజల ఆశయాలను, సిద్ధాంతాలను, తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ తెలంగాణ భవిష్యత్తును రక్షించే విధంగా మేధావులతో మేధోమణం చేసి ఏర్పాటు చేస్తున్న తెలంగాణ రక్షణ సమితి (టీఆర్ఎస్) పార్టీని త్వరలో ప్రకటిస్తామని తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల హక్కుల పరిరక్షన సమితి, తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు నరాల సత్యనారాయణ స్పష్టం చేశారు. వివిధ రాష్ట్రాల్లో ఉన్న తెలంగాణ మేధావులు, వివిధ దేశాలలో నివసిస్తున్న తెలంగాణ మేధావులు అందరి సమిష్టి నిర్ణయం మేరకు ఏర్పాటు చేస్తున్న పార్టీ తెలంగాణ రక్షణ సమితి పార్టీ అని, కేవలం తెలంగాణ ప్రజలను తెలంగాణ వాడే పరిపాలించాలని, మన నీళ్లు, మన నిధులు మన నియామకాలు మనమే పొందాలని, మన తెలంగాణ బంగారు తెలంగాణ కావాలనే ఆశయంతో సిద్ధాంతంతో టీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

# సీజనల్ వ్యాధులపై కళారూపాల ప్రదర్శన

*ములకలపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త :*

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సమాచార పౌరసంబంధాల శాఖ సౌజన్యంతో తెలంగాణ సాంస్కృతిక సారధి అలవాల కృపానందం కళాబృందం ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత, హరితహారంపై గేయాలు, మిమిక్రీ, పల్లెసుద్దులు తదితర కళాకారులతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, ప్రజలతో పాటు కళాకారులు ఎన్.వెంకటేశ్వర్లు, గురవయ్య, జాన్, అజయ్, మూస, మరియమ్మ, కౌసర్, అంజలి, ముత్యం తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దుర్గాదేవి శోభాయాత్ర

*వేలేరు అక్టోబర్ 07ప్రభాతవార్త :*

మండంల కేంద్రం వేలేరులో దుర్గామాత కమిటి, పిచర గ్రామంలో దేవి నవరాత్రులను కమిటి సభ్యులు గురువారం ఘణంగా నిర్వహించారు హిజ్రాల న్నత్యాలు, కళాకారుల కొలాటాల నడుమ ప్రజలు భక్తి శ్రద్దలతో దేవి నిమంజనోత్సవ శోభాయత్రను నిర్వహించారు .వెన్నవరం చంద్రశ్కర్ రెడ్డి, వార్డ మెంబర్ అత్తెన రాజెందర్ ఆద్వర్యంలోని వేలేరు దుర్గామాత కమిటి నిర్వహించిన దేవి నిమజ్జనోత్సవం కనువిందుగా కొనసాగింది. పీచం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో విగ్రహ దాతలు శ్రీకాంత్ రెడ్డి ఉపసర్పంచ్ శ్రీధర్ రెడ్డి తో పాటు స్దానిక ప్రజాప్రతినిధులు గ్రామ నాయకులు భక్తజన ప్రజలు పాల్గోన్నారు.

# చలివాగు ప్రాజెక్టులో చేపపిల్లల విడుదల

*శాయంపేట, అక్టోబరు 7, ప్రభాతవార్త:*



శాయంపేట మండలంలోని పత్తిపాక-ప్రగతి సింగారం గ్రామాల మధ్య ఉన్న చలివాగు ప్రాజెక్టులో శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జడ్పీచైర్‌పర్సన్ గండ్ర జ్యోతి చేపపిల్లలను వదిలారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లనుంచి కొత్త మత్స్యపారిశ్రామిక సొసైటీలు ఏర్పాటు చేయాలని, నూతన సభ్యత్వాలు ఇవ్వాలని మత్స్యకార్మికుల నుంచి డిమాండ్ ఉన్నా ఏ ప్రభుత్వం వారి డిమాండ్లను పట్టించుకోలేదన్నారు. సీఎం కేసీఆర్ మాత్రం మత్స్యకార్మికులసమస్యలు, డిమాండ్లపై స్పందించి ఉచితంగా చేపిల్లలు, రొయ్యపిల్లలు ఇస్తున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు. కార్యక్రమంలో స్థానిక మండల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# డాక్టర్ రామ్ మైండ్ కేర్ క్లినిక్ ప్రారంభం

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 7, ప్రభాతవార్త:*




హన్మకొండ చౌరస్తాలోని కాకాజీ కాలనీలో డాక్టర్ రామ్ మైండ్ కేర్ క్లినిక్‌ను హన్మకొండలోని ప్రముఖ వైద్యుడు డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. ఆధునిక సమాజంలో మానవులు పనిభారం వల్ల మానసిక ఒత్తిడులకు గురవుతున్నారన్నారు. ఇలాంటి రుగ్మతలను రూపుమాపడానికి మానసిక వైద్యులు చాలా ఉపయోగపడుతున్నారని వారన్నారు. క్లినిక్ వ్యవస్థాప కుడు డాక్టర్ రామ్‌నాయక్ మాట్లాడుతూ నేటి కంప్యూటర్ యుగంలో మానసికమైన ఒత్తిడి తొలగించడానికి మానసిక నిపుణులకు తప్పనిసరిగా సంప్రదించవలసిన ఆవశ్యకత ఏర్పడుతుందన్నారు. డాక్టర్ వశిష్ట, డాక్టర్ జగదీశ్వర్‌బాబు, డాక్టర్ శ్రీధర్‌రాజు, డాక్టర్ మన్మోహన్‌రాజు, ఆచార్య వీరన్ననాయక్, బి.సమ్మయ్య టీచర్ కె.గోపి, బి.మొగిలి పాల్గొన్నారు.

# డాక్టర్ బాబురావును సన్మానించిన మాదిగ జేఏసీ నాయకులు

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:*



అమృత ఆస్పత్రి వైద్యులు ఎండీ డాక్టర్ ఇరుకు బాబురావును మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు సన్మానించారు. జిల్లా కేంద్రంతో అమృత ఆస్పత్రిని ఏర్పాటు చేసి కోవిడ్‌లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించారని అన్నారు. ఆస్పత్రిని ప్రారంభించి నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శాలువ కప్పి సత్కరించారు. మోదుగు ఆదాం, వేల్పుల నరసింహారావు, మోదగు ప్రభాకర్, బన్ను, సంజీవరావు, గోపాలరావులు పాల్గొన్నారు.




# జాతీయ మైనార్టీ కమీషన్ సభ్యురాలిని కలిసిన ముస్లీంలు

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:*



జాతీయ మైనార్టీ కమీషన్ సభ్యురాలు షహాజాదిబేగంను చర్ల మండల దావత్ ఇ దీన్ ముస్లీం కమిటీ ఉపాధ్యక్షుడు జాకీర్‌హుస్సేన్ కలిసి వినతి పత్రం అందించారు. చర్ల మైనార్టీ సమస్యలను వివరించారు. చర్ల ఈద్గా షాదీఖానా స్థలం గురించి సర్వే జరిపి హద్దులతో కొలిచి ఇప్పించాలని నిధులు మంజూరు చేయాలని, కాలయాలన చేయకుండా త్వరగా సర్వే చేయించగలరని వినతి పత్రం అందించారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు పది రోజుల్లో పూర్తి చేసి వివరణ పంపాలని ఆమె ఆదేశించారు.

# మైనార్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

*కొత్తగూడెం, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:*



జిల్లా వ్యాప్తంగా నెలకొని ఉన్న మైనార్టీల సమస్యలను కేంద్ర స్థాయిలో, రాష్ట్ర, జిల్లాస్థాయిలో పరిష్కారానికి కృషి చేయాలని ప్రధానమంత్రి 15 పథకాల సూత్రం జిల్లా సభ్యుడు ఎండీ యాకూబ్‌పాషా జాతీయ మైనార్టీ కమీషన్ సభ్యురాలు సయ్యద్ షహజాదీబేగంను శుక్రవారం కోరారు. కలెక్టరేట్‌లో కార్యాలయంలో జరిగిన సమీక్షలో ఆయన పాల్గొని మైనార్టీల సమస్యలను వివరించారు. జిల్లాలో ఉన్న మైనార్టీ గురుకులాలకు పక్కా భవనాలు నిర్మాణానికి కేంద్ర మైనార్టీ సంక్షేమశాఖ ద్వారా నిధులు కేఉటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రధానమంత్రి 15 సూత్రాల పథకం సమీక్షలను ప్రతీ మూడు నెలలకు ఒకసారి నిర్వహజంచాలని అన్నారు.






## దళితులపై దాడికి పాల్పడిన వారిపై అట్రాసిటి కేసు నమోదు చేయాలి

నర్సంపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త



దళితుడైన తాటికాయల సూరయ్యపై దాడికి పాల్పడిన గుండ్లపాడు సర్పంచ్ కద్దూరు కట్టయ్యపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు పెట్టి తక్షణమే అరెస్టు చేయాలని దళితరత్న కళ్లెపెల్లి మాదిగ, ఆర్‌పిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జన్ను సాంబయ్య, ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం దాడిని ఉద్దేశించి దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నల్లబెల్లి మండలంలోని గుండ్లపాడు గ్రామంలో దసరా ఉత్సవాల కార్యక్రమంలో దళితులు డప్పు ఉత్సవంలో భాగంగా కొంత జాప్యం జరిగినందుకు డప్పులకు నాయకత్వం వహిస్తున్న తాటికాయల సూరయ్యను అకారణంగా అదే గ్రామానికి చెందిన గుండ్లపాడు గ్రామ ప్రథమ పౌరుడు సర్పంచ్ అయిన కర్దురి కట్టయ్య అకారణంగా దళితుడైన సూరయ్యను తీవ్రంగా కొడుతూ దుర్భాషలాడుతూ నీకు దిక్కున చోట చెప్పుకోరా అంటూ చాతి మీద మరియు మర్మంగాల మీద విపరీతంగా కొట్టి దాడి చేయడం జరిగింది. దళితుడైన సూరయ్య వెంటనే నల్లబెల్లి పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేయడంతో వారు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఈ సంఘటనపై స్పందించిన దళిత ప్రజా సంఘాలు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సూరయ్యను పరామర్శించి స్థానిక అంబేద్కర్ సెంటర్లో గుండ్లపాడు సర్పంచిని ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటిక్‌తో పాటు రౌడీ షీట్ ఓపెన్ చేయాలని ధర్నాలు నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న ఉద్యమ ప్రతినిధులు సుధాకర్, సురేష్, రంజిత్, శంకర్, రవి, రాజయ్య, పోచమ్మ ప్రమాద సరోజన మమత బాబు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

నర్సంపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ 24వ మహాసభలను జయప్రదం చేయాలని నర్సంపేట సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ విజయవాడలో ఈ నెల 14 నుండి 18 వరకు జాతీయ మహాసభలు జరుగనున్న సందర్భంగా 14వ తేదిన లక్షలాది మందితో విజయవాడ నగరంలో గొప్ప బహిరంగ సభను భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహించడం జరుతుందని వరంగల్ రైల్వే స్టేషన్ నుండి ప్రత్యేక రైళ్లు, ఉదయం ఏడు గంటలకు బయలుదేరి వెళ్లాలని ప్రజలు వేలాదిగా వరంగల్ జిల్లా నుండి తరలి వస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ తెలిపారు. నర్సంపేట పట్టణంలో మహిళా బృందం డప్పు సప్పుల్ల నృత్యాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం ప్రజల్ని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పంజాల రమేష్ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం దోపిడి పాలకవర్గాల నియంతృత్వ పాలనలో వివరించడం కోసం పోరాట కార్యక్రమాలను చేస్తూ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉండని దోపిడీ లేని సమ సమాజ స్థాపనే ధ్యేయంగా మార్క్సిజం లేనినిజం సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యపరిచి దోపిడిలేని సమాజం నిర్మించే వరకు పోరాటాలు సాగుతాయని తెలిపారు.

## బాధిత కుటుంబానికి చెక్కు పంపిణి

చెన్నారావుపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త



మండలంలోని చెరువుకొమ్ముతండా గ్రామశివారు వాల్యతండాలో బాదిత కుటుంబానికి టిఆర్ఎస్ మండల నాయకులు బోడ భద్రునాయక్ శుక్రవారం చెక్కు పంపిణి చేశారు. తండాకు చెందిన బోడ పోరి ఇటీవలే అనారోగ్యానికి గురైంది. దీంతో వారు ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ. 56వేల చెక్కును వారి కుటుంబానికి అందించారు. ప్రభుత్వం నుండి చెక్కు కావడం పట్ల వారు ముఖ్యమంత్రికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు బోడ నార్య, బోడ రాము తదితరులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించిన వారిపై అట్రాసిటి కేసు నమోదు

నెక్కొండ, అక్టోబర్ 7, ప్రభాతవార్త

కులం పేరుతో దూషించిన కొంత మంది వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు గుండ్లపల్లి గ్రామంలో నెలకొంది. బిర్రు సతీష్ అనే వ్యక్తిని లాక రాజు, లాక శివ, బోళ్ల రవితేజ, గోపగాని రాజు అనేవారు కులం పేరుతో దూషించి తిట్టి చేతులతో కొట్టినందుకు వారిపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు నెక్కొండ ఎస్ఐ సీమాపర్విన్ తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఖానాపురం, అక్టోబర్ 7, ప్రభాతవార్త



ఖానాపుర్ జిల్లాపరిషత్ సెకండరిపాఠశాలలో 1996-97వ సంవత్సరంలో పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం పాఖాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వీరమనేని సాగర్‌రావు, ఎండి అక్బర్, ఎండి. అజహార్, నారగాని రమేష్, మల్లోజు సత్యనారాయణ, ఎండి. హైమద్‌పాషా, మహమ్మద్ హమీద్ బేగం, మాడూరి యాకలక్ష్మి, బీరం లలిత, గంద్రాతి శ్రీలత, గంద్రాతి సందీప, ఎర్ర జ్యోతి, ఎంపాల పద్మనీల, దుర్సోజు ఉమారాణి, అర్శనపల్లి శ్రీలత, వంగ విజయలక్ష్మి, అడ్డిచెర్ల రజిత, పుల్లూరి సుజాత, వల్లెపు యాకాంతం, చింత రమేష్, పెండ్లి రాజు, కొట్టె ప్రసాద్, మద్దూరి రాజన్న, కందుకూరి రాజు, ఒర్సు రవి, మార్క వెంకన్న, కడారి అశోక్, మాచర్ల యుగేందర్, బుర్ర భాస్కర్, ఎండి ఇస్మాయిల్, ఎండి.రఫి, కందకట్ల వీరలింగం, మరాటి పాపయ్యలు పాల్గొని చిన్ననాటి మధుర స్మృతులను పంచుకొని భవిష్యత్‌లో ఒకరికొకరం అండగా ఉందామని అన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

ఖానాపురం, అక్టోబర్ 7, ప్రభాతవార్త



మండలంలోని మనుబోతుల గడ్డ గ్రామానికి చెందిన పోతుల రామలక్ష్మి అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మరణించడంతో డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, గోక రామస్వామిలు మృతదేహానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## భద్రాచలం నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా రాణా



**రాణా ఎన్నికపై పలువురు హర్షం**

నర్సంపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త

రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకోవాలనే లక్ష్యంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నేపథ్యంలో బిజెపి రాష్ట్ర అధిష్టానం రాష్ట్రంలో ఉన్న 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జీలను నియమించిన క్రమంలో భద్రాచలం నియోజకవర్గ ఇన్‌ఛార్జిగానర్సంపేట నియోజకవర్గ బిజెపి యువ నాయకుడు గోగుల రాణాప్రతాప్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయక శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల ముందు టిఆర్ఎస్ పార్టీలో చేరిన రాణా ప్రతాప్‌రెడ్డి అనతి కాలంలోనే యువ నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. రియల్‌ఎస్టేట్ రంగంలో రాణిస్తూనే ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో జనతాట్రస్ట్ ద్వారా పలువురు పేదలకు సహాయ సహకారాలు అందించారు. అటు రియల్‌రంగం, ఇటు సేవా రంగంతో పాటు రాజకీయ రంగంలో కూడా నియోజకవర్గంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ వెంటనే తన ప్రాబల్యాన్ని ఏమాత్రం తగ్గించుకోకుండా తన సోదరి రాణి రుద్రమదేవితో పాటు రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో నడ్డాతో పాటు కేంద్రనాయకుల సమక్షంలో బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రస్తుతం నర్సంపేట డివిజన్‌లో మాజీ ఎమ్మెల్యే సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి బిజెపిలో చేరగా అతనితో పాటు కలిసి పనిచేస్తూ డివిజన్‌లో పార్టీ ఎదుగుదలకు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ క్రమంలో తాజాగా బిజెపి రాష్ట్ర పార్టీ అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జిలుగా నియమకాలు చేపట్టిన క్రమంలో భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జిగా రాణా ప్రతాప్‌రెడ్డికి అవకాశం దక్కడం పార్టీలో ఆయన ఎదుగుదలకు నిదర్శనమని చెప్పవచ్చు. ఆయన ఎన్నిక పట్ల బిజెపి పార్టీ నాయకులతో పాటు యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అహంకారంతో దళితుడిపై దాడి

నర్సంపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త



అధికార అహంకారంతో దళితుడిపై దాడిచేసిన కాంగ్రెస్ సర్పంచ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని ఎస్సీ మోర్చా అధ్యక్షులు నల్లబెల్లి సుదర్శన్ అన్నారు. నల్లబెల్లి మండలం గుల్లపాడు గ్రామానికి చెందిన తాటికాయ సూరయ్య కుల పెద్దమనిషి(మాదిగ)పై సర్పంచ్ కదరు కట్టయ్య దసరా రోజున డప్పులు ఆలస్యంగా తీసుకువచ్చారని అనుచితవాఖ్యలు చేస్తూ కులం పేరుతో అసభ్యపదజాలంతో తిడుతూ విపరీతంగా కొట్టడం జరిగిందని, దీంతో నర్సంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సూరయ్యను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## 75వ రోజుకు చేరిన వీఆర్‌ఏల సమ్మె

నెక్కొండ, అక్టోబర్ 7, ప్రభాతవార్త



వీఆర్‌ఏలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ చేపట్టిన దీక్ష శుక్రవారం నాటికి 75వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షలో వరంగల్ జిల్లా జెఏసీ కన్వీనర్ కర్ణకంటి రాజేష మాట్లాడుతూ వెంటనే పేస్కేలు అమలు చేయాలని, అర్హులైన వీఆర్‌ఏలకు పదోన్నతులు కల్పించాలని, 55 సంవత్సరాలు పైబడిన వీఆర్‌ఏల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. ఇట్టి డిమాండ్లను నెరవేర్చేంత వరకు ఇదే విధంగా సమ్మెను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల జెఏసి చైర్మన్ సింగారపు రమేష్, కో చైర్మన్ ఇల్లుటూరి రవికుమార్, కన్వీనర్ మహ్మద్ సహారా తదితరులు వీఆర్‌ఏలు పాల్గొన్నారు. ఇందులో భాగంగా నెక్కొండ మండలానికి చెందిన అందరు వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

# పిట్ట కొంచెం... కూత ఘనం...

**యాంకర్‌గా ముందుకు పోతున్న తేజస్విని**

**చిన్ననాటి నుండి మీడియా పట్ల మక్కువ**

**యాంకర్‌గా ప్రతిభను చాటుకుంటున్న వైనం**

**తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే : కారుపోతుల తేజస్విని**

*వెంకటాపూర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన కారుపోతుల తేజస్విని (సోని) యాంకర్‌గా తన ప్రతిభను ప్రదర్శిస్తూ పలువురి ఆశీస్సులు, అభినందనలు పొందుతుంది. చిన్న నాటి నుండే మీడియా పై మక్కువ పెంచుకున్న తేజస్విని పలు కార్యక్రమాల నిర్వహణలో యాంకర్‌గా రాణిస్తుంది. తన ఆసక్తిని గుర్తించిన తల్లిదండ్రులు కూడా ఆమెను ప్రోత్సహిస్తుండటంతో చిన్నతనం నుండే ఈ కార్యక్రమాలపై మక్కువ పెంచుకొని ముందుకు పోతుంది. వివరాలలోకి వెళితే.. ,లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన బిజెపి నాయకులు, రైతు కారుపోతుల దేవేందర్ వకుళా దేవి దంపతులకు ఇద్దరు కూతుళ్లు. అందులో పెద్ద కుమార్తె తేజస్విని ప్రస్తుతం ఎస్.ఆర్ యూనివర్సిటి ఇంజనీరింగ్ కాలేజీలో బిటెక్ రెండవ సంవత్సరం చదువుతుంది. ఓ వైపు చదువులో మంచి ప్రతిభను కనబరుస్తూనే మరోవైపు యాంకర్‌గా రాణిస్తుంది. 5 వ తరగతి చదువుతున్న రోజుల నుండే ఆమెకు ఉపాన్యాసాలు ఇవ్వడం, యాంకరింగ్ చేయడం అంటే ప్రాణం కావడంతో దానిని పాఠశాల స్థాయి నుండే అలవాటు చేసుకుంది. ఇంటర్మీడియెట్ చదువుతున్న సందర్భంలో ములుగు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఉపన్యాస, వాస్యరచన, డ్రాయింగ్ పోటీలలో ప్రథమ బహుమతి రావడంతో ఆమె ప్రతిభను గుర్తించిన అప్పటి ములుగు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ప్రస్తుత ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మెమెంటో ఇచ్చి సత్కరించారు. యాంకరింగ్‌తో పాటు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలైన గిట్టుబాటు ధర, సన్నరకం సాగు, సాగునీటి తిప్పలు, ఎలక్ట్రానిక్ కాంటాల పై వీడియోలు తయారు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కు చేరే విధంగా సోషల్ మీడియాలో పోస్టు చేసేది. అలాగే ప్రాణాంతకమైన కరోనా వైరస్ పై సైతం వీడియోలు తయారు చేసి, ఏ విధంగా కరోనా సోకకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు అనే అంశాలపై సోషల్ మీడియా ద్వారా ప్రజలకు అవగాహన కల్పించింది. కాగా గత సంవత్సరం ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన నరకాసుర వధలో యాంకరింగ్ చేశారు. అలాగే ఈ సంవత్సరం దసరా ఉత్సవాల్లో పాల్గొని పలువురిని ఆకట్టుకుంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా లక్ష్మీదేవిపేట గ్రామంలో తేజస్వినితో కొబ్బరికాయ కొట్టిచ్చి గ్రామ సర్పంచ్‌తో పాటు గ్రామస్తులు గౌరవించి ప్రోత్సహిస్తారు.






# వికలాంగుడిపై దాడి హేయమైన చర్య. యాదగిరి

*మంగపేట అక్టోబర్07. ప్రభాతవార్త*

అధికారాన్ని అడ్డు పెట్టుకుని తాము ఏమి చేసినా చెల్లుతుందని ఒక వికలాంగుడిపై దౌర్జన్యం చేయడం హేయమైన చర్య అని భాధ్యత గల గ్రామ సర్పంచ్ వికలాంగుడిపై కాలుతో తన్నడం ఏమిటని మాల మహానాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి పల్లికొండ యాదగిరి ప్రశ్నించారు. శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సర్పంచ్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవలె ఒక వికలాంగుడిపై జరిగిన దారుణ సంఘటనను మాల మహానాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి పల్లికొండ యాదగిరి ఖండించారు. ఈసందర్భంగా యాదగిరి మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం పుల్పోని గ్రామంలో చోటు చేసుకున్న దారుణ ఘటన వికలాంగుడు క్రిష్ణయ్య ఉపాధి హామీ పథకంలో చేసిన పనికి డబ్బులు రావాలని స్థానిక సర్పంచ్‌ని అడగ్గా కోపోద్రోక్తుడైన సర్పంచ్ బండ బూతులు తిట్టి మరోపక్క అధికారులను తహాశీల్దార్, ఎంపిడీఓను సైతం అసభ్య పదజాలంతో దూషిస్తూ క్రిష్ణను కాలుతో తన్నడం అటువంటి దుర అహంకారం కల్గిన సర్పంచ్ శ్రీనివాస్‌పై చట్ట ప్రకార ం కఠిన చర్యలు ఈసుకోవాలని ఆయన కోరారు. గ్రామ సర్పంచ్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వరకు దేశ ప్రధాని వరకు ప్రజా స్వామ్య దేశంలో సమానమే అని అదికారం మధంతో కన్నూ మిన్నూ కన్పించకుండా కాలుతో తన్నిన సర్పంచ్‌పై చర్యలుత ఈసుకోవాలంటే అధికారం ఉందికదా అనే చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని ఇష్టాను సారంగా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. మరో సారి ఇటు వంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన కోరారు.



# సకాలంలో పనులు పూర్తి చేయకపోతే చర్యలు తప్పవు..

**- జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

మన ఊరు మనబడి అభివృద్ధి పనులు జాప్యం చేస్తే సహించేది లేదని సకాలంలో పూర్తిచేయకపోతే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో మన ఊరు మనబడి పాఠశాల అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తంచేస్తూ నిర్దేశించిన పనులు నిర్ణీత వ్యవధిలో పూర్తిచేయాలన్నారు. ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిన పనులను చేపట్టడంలో జాప్యం చేయడం సరికాదన్నారు. ఉన్నతాధికారులు కూడా కఠినచర్యలు తీసుకో వాలన్నారు. మండలానికి మూడుపాఠశాలలు చొప్పున చేపట్టిన అభివృద్ధి పనులను సమీక్షిస్తూ వాటికి గల కారణాలను తెలుసుకుంటూ త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. చేపట్టిన పనులను ఎంబి రికార్డ్ చేయాలని పేమెంట్‌ను కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్ ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, జిల్లా అధికారులు రాము, జయంతి, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ బండప్రకాష్‌ను కలిసిన ముదిరాజ్ నాయకులు

*బచ్చన్నపేట, అక్టోబరు 7, ప్రభాతవార్త:*

ఎమ్మెల్సీ బండప్రకాష్‌ను మర్యాదపూర్వకంగా ముదిరాజ్ ప్రజా ప్రతినిధులు, నాయకులు కలిశారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ బండప్రకాష్ కార్యాలయంలో వారు మర్యాదపూర్వకంగా కలిసి ముదిరాజ్‌లకు సంబంధించిన పలువిషయాలపై చర్చించారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్‌చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మీఅంజయ్య, గోపాల్‌నగర్ ఉపసర్పంచ్ వద్ది ఎల్లయ్య, మత్స్యకారులు గ్రామశాఖ అధ్యక్షుడు వద్ది వెంకటయ్య, ముదిరాజ్ జిల్లానాయకుడు గిరబోయిన బాలసిద్దులు, ముదిరాజ్‌నాయకులు, పిట్టల రాములు, పిట్టల సాయికుమార్ పాల్గొన్నారు.



# ములుగు వార్త

# మునుగోడు ప్రచారంలో పాలకుర్తి నాయకులు

*పాలకుర్తి, అక్టోబరు 7, ప్రభాతవార్త:*

మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో మండలంలోని పలువురు



ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. శుక్రవారం ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జిల్లారైతుసమన్వయ సమితి సభ్యుడు జరుపుల బాలునాయక్ ఆధ్వర్యంలో ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ అన్నివర్గాల ప్రజల సంక్షేమంకోసం అహర్నిశలు కృషిచేస్తున్నారని అన్నారు. ప్రచారంలో మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి.సర్వర్‌ఖాన్, మండల బీసీసెల్ అధ్యక్షుడు నోముల సతీష్, కడుదుల కర్ణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*బచ్చన్నపేట, అక్టోబరు 7, ప్రభాతవార్త:*

పదిహేడు సంవత్సరాల తరువాత 2004-05విద్యార్థులు ఆత్మీయ



సమ్మేళనం ద్వారా ఒకేవేదికపై కలిసి తమ మనోభావాలను వ్యక్తంచేశారు. తమవద్ద విద్యను నేర్చుకున్న విద్యార్థులు పదిహేడు సంవత్సరాల తరువాత కలవడం చాలా సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు శ్రీధర్, కృష్ణమూర్తి, నవీన్, మల్లేశ్, శ్రీనివాస్, నాగలక్ష్మీ, చంద్రకళ తెలిపారు. కార్యక్రమంలో సురేష్, కరుణాకర్‌రెడ్డి, సంతోష్, శ్రవణ్, వెంకటేశ్, రాజు, మల్లేశం, మౌనిక, సింధూజ, చైతన్య,సౌమ్య, రజిత, శివగామిని పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్‌కు ఘనస్వాగతం

*లింగాలఘణపురం, అక్టోబరు 7, ప్రభాతవార్త:*

జనగామ జిల్లాకేంద్రంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్‌కు జిల్లా బీజేపీ రాష్ట్ర, జిల్లానాయకులు ఘనస్వాగతం పలికారు. బండిసంజయ్ హైదరాబాద్‌నుంచి వరంగల్‌కు వెళ్లుతున్న సందర్భంగా శుక్రవారం జనగామ జిల్లాకేంద్రంలోని హన్మకొండ-హైదరాబాద్ జాతీయ రహదారిపై నెల్లుట్ల చౌరస్తాలో బీజేపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా దశమంత రెడితోపాటు జిల్లా, రాష్ట్రనాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వీధి దీపాలుగా సోలార్ లైట్లు

## ఏపూరులో ప్రారంభానికి సిద్దం

గూడూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని ఏపూరు గ్రామపంచాయతి పరిధిలో విద్యుత్ వీధిలైట్ల సౌకర్యం లేని చోట సోలార్ సిస్టం ద్వారా వీధి దీపాలు వెలిగించేందుకు ఏర్పాట్లు చేసారు. ఏపూరు గ్రామం నుండి పక్కనే ఉన్న బ్రాహ్మణపల్లి గ్రామానికి వెళ్లే రహదారిపై, అదే విధంగా పంచాయతి పరిధిలోని కోడిపుంజులతండాకు వెళ్లే రహదారిపై విద్యుత్ వీధిలైట్ల సౌకర్యం లేకపోవడంతో వీధి దీపాలుగా సోలార్ లైట్లను బిగించారు.

నూతనంగా ఏర్పడిన ఏపూరు గ్రామపంచాయతి పరిధిలో గడచిన మూడు సంవత్సరాలుగా ఉన్న కొద్దిపాటి ఆర్థిక వనరులను ఉపయోగించుకోవడంతో పాటు దాతలు, ఎమ్మెల్యే శంకర్‌నాయక్, ఎంపి కవితల సహకారంతో సర్పంచ్ వాంకుడోతు మౌనికదిలీప్‌నాయక్ అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం జిల్లాలోనే ఆదర్శంగా నిలవగా ఉన్నతాధికారుల ప్రశంసలు కూడా అందుకున్నారు. తాజాగా గ్రామపంచాయతి పరిధిలో విద్యుత్ దీపాలు అమర్చేందుకు అనువుగా లేని రహదారిపై 16 సోలార్ వీధి దీపాలను ఏర్పాటు చేసి ప్రారంభానికి సిద్దంగా ఉంచారు. మహబూబాబాద్ ఎంపి కవిత సహకారంతో బ్రాహ్మణపల్లి రహదారిపై 8, కోడిపుంజులతండా రహదారిపై 8 సోలార్ వీధి దీపాలు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. త్వరలో వాటిని ప్రారంభించనున్నట్లు తెలిపారు. తమ గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఉత్తమ పంచాయతీల ఎంపికకు అధికారులు అంకితభావంతో పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

జనగామటౌన్, అక్టోబరు 7, ప్రభాతవార్త:

జాతీయస్థాయిలో ఉత్తమ పంచాయతీలను ఎంపిక చేస్తున్నందున అధికారులు ఆయా గ్రామాల్లో పర్యటించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జాతీయ ఉత్తమ పంచాయతీల అవార్డుల ఎంపిక కై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించాఉ. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మూడు మండలాల్లో 27గ్రామాలలో అధికారులు విస్తృతంగా పర్యటించాలన్నారు. తాగునీరు, విద్య,వైద్యం మొదలగు అంశాలపై ప్రధాన దృష్టిపెట్టాలన్నారు. అదేవిధంగా పెన్షన్స్ నిత్యావసర వస్తువుల పంపిణీ విధానం, పర్యావరణ పరిశుభ్రతలపై పర్యవేక్షణ చేపట్టాలని నివేదికలు అందించాలన్నారు లోటుపాట్లను సవరించుకుంటు అభివృద్ధి దిశగా కొనసాగాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించాయని జిల్లాను అగ్రగామిలో నిలిపేందుకు అధికారులు అంకితభావంతో పనిచేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి, సీపీవో ఇస్మాయిల్, విద్యాధికారి రాము, జిల్లాపంచాయతీ అధికారి రంగాచారి, జిల్లా వైద్యాధికారి ఎ.మహేందర్, పౌరసరఫరాల అధికారిణి రోజారాణి, జిల్లా మహిళా శిశుసంక్షేమ అధికారిణి జయంతి, పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ మనోహర్, ఎల్‌డీఎం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డుపై గొయ్యి

### ఇబ్బందుల్లో వాహనచోదకులు

పెద్దవంగర,అక్టోబర్ 07,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రోడ్ల పనుల్లో కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులు కుమ్మకై నాణ్యత లేకుండా నాసిరకంగా రోడ్లు వేస్తూ జేబులు నింపుకున్నారు.గ్రామాల నుండి మండలాలకు అనుసంధానం చేస్తూ మండల కేంద్రం నుండి బొమ్మకల్ వరకు రోడ్డును ప్రజల కోరిక మేరకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రోడ్డు మంజూరి చేశారు. కాని అధికారులు కాంట్రాక్టర్లు చేతివాటంతో నాసిరకంగా రోడ్డు వేసి చేతులు దులుపుకున్నారనే విమర్శలు వస్తున్నాయి.మండల కేంద్రం నుండి బొమ్మకల్ గ్రామానికి పోయే ప్రధాన రహదారి రెడ్డికుంట తండ గ్రామ శివారులో రహదారికి మొన్న కురిసిన వర్షానికి భారీ గొయ్యిపడింది.దీంతో వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. వర్షపునీరు పోవడానికి ఏర్పాటు చేసిన మోరి వద్ద నీటి ప్రవాహానికి గొయ్యి ఏర్పడింది.ఇదే మార్గంలో నిత్యం బొమ్మకల్ నుండి మండల కేంద్రానికి వాహనాలు అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటాయి.వాహనాలు వేగంగా వచ్చే సమయంలో,ఎదురు పడినప్పుడు గొయ్యివద్ద ఇబ్బందులు పడుతున్నారు.రాత్రి వేళలో గొయ్యి కనపడక వాహనచోదకులు ప్రమాదాలకు గురైన ఘటనలు ఉన్నాయి. ఇప్పటికైన అధికారులు, ప్రజాప్రదినిధులు తక్షణ చర్యలు తీసుకోని మోరిపై పడ్డ గొయ్యి మరమ్మత్తులు చేయించి ప్రమాదాల బారిన పడకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.



## తోరణ పనుల ప్రారంభోత్సవానికి భూమి పూజ

*వేలేరు అక్టోబర్ 07 ప్రభాతవార్త :*

మండల కేంద్రం మేలేరులోని శ్రీరుద్ర రామేశ్వర స్వామి దేవాలయంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు,గ్రామ సర్పంచ్ కాయ త మాధవరెడ్డి ఆద్వర్యంలో కళాతోరణ పనుల ప్రారంభోత్సవానికి భూమి పూజ నిర్వహించారు అనంతరం శ్రీరుద్ర రామేశ్వర స్వామి ఆలయానికి 1973.74 వ సంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు మార్చే నిర్మాణానికి అయ్యేఖర్చు అందిస్తామని తెలిపారు .ఈకార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సద్దాం



హుస్సేన్, గ్రామపంచాయతీ సిబ్బంది,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐజేయూ ఉపాధ్యక్షుడిగా సోమిడి అంజన్‌రావు

హన్మకొండ కలెక్టరేట్, ప్రభాతవార్త



సీనియర్ పాత్రికేయుడు సోమిడి అంజన్‌రావు హన్మకొండ జిల్లా(ఐజేయూ) ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హన్మకొండలోని ప్రెస్‌క్లబ్‌లో టియూడబ్ల్యూజే(ఐజెయూ) జిల్లా యూనియన్ ఎన్నికలు శుక్రవారి జరిగాయి. జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్నికైన హన్మకొండ జిల్లా వార్త బ్యూరో అంజన్‌రావుకి పాత్రికేయులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

## దసరా ఉత్సవాల నిర్వాహనలో జిల్లాఅధికారులు విఫలం

**హిందూ సాంప్రదాయాలపై టిఆర్ఎస్‌కు చిన్నచూపు**

**ఉర్సుదసరా ఉత్సవాల్లో అధికారపార్టీ దుర్వినియోగం**

**రాముడు లేకుండా రావణవధ చేయాలనుకోవడం మూర్కత్వం**

**వరంగల్ తూర్పు బిజేపి ఇంచార్జి కుసుమ సతీష్ బాబు**

*వరంగల్ అక్టోబర్07 ప్రభాతవార్త:*

టిఆర్ఎస్ ను బిఆర్ఎస్ గా మార్చినంత ఈజీగా హిందూ సాంప్రదాయాలను మార్చాలని చూస్తే హిందూబంధువులు, భారతీయ జరతా పార్టీచూస్తూ ఊరుకోదని వరంగల్ తూర్పు బిజేపి ఇంచార్జి కుసుమ సతీష్ బాబు అన్నారు. ఉర్సు రంగలీల మైదానంలో గత ఏడుదశాబ్దాలుగా దసరా పండుగ సంథర్బంగా నిర్వహిస్తున్న రావణవధ ఉత్సవాలు రామరథం వచ్చాకేపారంభం అయ్యేవని అలాంటి హిందూ సాంప్రదాయ ఉత్సవాలు బుదవారం శ్రీరామ రథం రాకమందే దసరా ఉత్సవాలు నిర్వహించాలని ప్రయత్నం చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ సంథర్బంగా ఆయన మాట్లాడుతూ హిందూ సంప్రదాయాలను అదికార బలంతో దుర్వినియోగం చేస్తే భారతీయ జనత పార్టీ, హిందూ బందువులు చూస్తూ ఊరుకోరని అన్నారు. ప్రజల అభిప్రాయంతో సంభందం లేకుండా సాంప్రదాయాలను పక్కన పెట్టి శ్రీరామ రథం రాకుండానే రావణ వధను నిర్వహించాలను కోవడం హేయమైన చర్య అని అన్నారు. శ్రీరామ రధాన్ని రాకుండా పోలీసులతో ఆపించడం అదికార దుర్వినియోగమని డెబ్బై ఏళ్లుగా వి.ఐ.పి దారినుండి వచ్చే శ్రీరామ రథాన్ని ఈ సంవత్సరం మాత్రం దొడ్డిదారిగుండా వెల్లాలని పోలీసులకు ఆదేశాలు ఇవ్వడం మూర్కత్వమని, ఇన్నేల్లుగా పార్టీలకు అతీతంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారని అలాంటిది టిఆర్ఎస్ పాలనలోనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం దురద్రుష్ట కరమని అన్నారు. మున్సిపల్ కార్పోరేషన్ ఆద్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో తూర్పు ఎమ్మెల్యే గుత్తాదిపత్యం మంచి పద్దతి కాదని దసరా అంటేనే చెడుపై మంచి గెలుపని ఇలాంటి నియంత పాలన చేసిన యోదాను యోదులు కాలగర్బంలో కలిసి పోయారని గుర్తుచేశారు. దసరా ఉత్సవాలు నిర్వహించడంలో నగర మేయర్, ఎమ్మెల్యే నరేందర్ చెప్పుకోవడం హాస్యాస్పదం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గోగికార్ అనిల్, శ్రీరాముల మణి, గోనె రాజయ్య, చేతన్, ధీరజ్, రాకేష్, మహేష్, కోదాటి చక్రధర్, అప్పాల కార్తీక్, కోదాటి దత్తు, చిప్ప వంశీ, శివపాల శ్రీనివాస్, పగిడిపాల ప్రశాంత్, గడ్డం మహేష్, ఊట్ల రత్న, పెండ మనోజ్, గొల్లపల్లి శివ, గుగులోతు బాలాజి, బత్తిని నందు, వడ్నాల సురేష్, కాటి శివ, చింతనూరి బాలు, ఉప్పల అవినాష్, భిందూబందువులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ, దసరా ఉత్సవాల ఏర్పాట్లు అభినందనీయం

## బల్దియా అధికారులను ప్రశంసించిన నగర మేయర్, కమీషనర్



**పోచమ్మమైదానం, అక్టోబర్ 7, ప్రభాతవార్త**
ఇటీవల దసరా, బతుకమ్మ ఉత్సవాలకు చేసిన ఏర్పాట్లు అభినందనీయమని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో ఉత్సవాల ఏర్పాట్లు, వాటి విజయవంతంపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మేయర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ బల్దియా పరిధిలో 142 ప్రాంతాల్లో రూ. 1 కోటి 54 లక్షల వ్యయంతో ఉత్సవాలకు ఏర్పాట్లు చేయడం జరిగిందని, అధికారులు సమన్వయంతో దసరా, బతుకమ్మ ఉత్సవాలను విజయవంతం చేసినందుకు గాను వారిని ప్రశంసించారు. అలాగే కాంపౌండ్ ఏరియా పథకంలో భాగంగా బల్దియా పరిధిలో 20 యుఎల్ఎస్ఆర్ (వాటర్ ట్యాంక్)లను నిరంతరం నీటి సరఫరా 24 గంటల కోసం ఎంపిక చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఈఈలు రాజయ్య, బిఎల్ శ్రీనివాసరావు, సంజయ్ కుమార్ డీఈలు ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త



## చింతల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని

# తనిఖీ చేసిన డీఐఓ ప్రకాష్



**ఎంజీఎం, అక్టోబర్ 7, ప్రభాతవార్త**
వరంగల్ జిల్లా డీఐఓ డాక్టర్ ప్రకాష్ చింతల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ కోవిడ్ 19 వ్యాక్సినేషన్ బూస్టర్ డోస్ ప్రతి ఒక్కరికి వేయాలని చిన్న పిల్లలకు వ్యాక్సినేషన్ రోటిన్ ప్రోగ్రాం ప్రతి బుధవారం, శనివారం ఖచ్చితంగా ఇవ్వాలని నేషనల్ ప్రోగ్రామ్స్ 100 శాతం టార్గెట్ అచీవ్‌మెంట్ చేయాలని ఆస్పత్రి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డ్యూటీ విషయంలో క్రమశిక్షణగా ఉండాలని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో చింతల్ మెడికల్ ఆఫీసర్ బి. దిలీప్ కుమార్, ఫార్మసిస్ట్ జ్యోష్న, స్టాఫ్ నర్స్ రుబీనా, ఎంఎన్ఓ విజయ్ నాయక్ తదితరులుపాల్గొన్నారు.

# ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ కాళీ ప్రసాద్

## శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పోరేటర్

**పోచమ్మమైదానం, అక్టోబర్ 7, ప్రభాతవార్త**



మున్నూరు కాపు ముద్దుబిడ్డ గార్డియన్ హాస్పటల్ అధినేత డాక్టర్ పగడాల కాళీప్రసాద్ తెలంగాణ రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించిన టీఆర్ఎస్ ముఖ్య నాయకులు, మాజీ కార్పోరేటర్ యెలుగం శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో కూరపాటి సంపత్, వేణు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఐజేయూలో ఇద్దరు

**భీమదేవరపల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**





జిల్లా ఐజేయూ పాలకవర్గంలో భీమదేవరపల్లి మండల ఇద్దరు విలేకరులకు స్థానం దక్కింది. శుక్రవారం హన్మకొండ ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో భీమదేవరపల్లి రిపోర్టర్ రాజ్ కుమార్‌కు సంయుక్త కార్యదర్శిగా కాశిరెడ్డి ఆదిరెడ్డి కార్యవర్గ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి ఎన్నికలు భీమదేవరపల్లి మండల ప్రెస్ క్లబ్ సభ్యులు అభినందనలు తెలిపారు.

# అమ్మకు అంకితం పుస్తకం

**భీమదేవరపల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**
ముల్కనూర్ ప్రజా గ్రంధాలయంలో నవయుగ శతక పుస్తకాన్ని అమ్మకు అంకితం చేశారు. ప్రజా గ్రంధాలయంలో కర్రె సదాశివ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ మాడుగుల కొమురయ్య పాల్గొని వారు మాట్లాడుతూ మారుమూల గ్రామంలో జన్మించి నవయుగ శతకం కొప్పూర్ గ్రామానికి చెందిన నల్లగొండ సురేష్ రచించి పద్యాల గేయాలతో తల్లిదండ్రుల ప్రేమను రచించి తల్లికి అంకితం చేయడం అదృష్టం అని కొనియాడారు. పుస్తకం ఆవిష్కరించిన అనంతరం ఈ కార్యక్రమంలో గొస్కల రమేష్ మెడికల ఐలయ్య ఎంపీటీసీ అప్పని పద్మ బిక్షపతి డాక్టర్ ఎదులాపురం తిరుపతి కాల్వ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# దుర్గా నవరాత్రి లడ్డు వేలం రూ. 1లక్ష 7 వేలు



**భీమదేవరపల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**
మల్లారం గ్రామంలో దుర్గ నవరాత్రి ఉత్సవాల్లో వేలం లడ్డు లక్ష రూపాయలకు దక్కింది. గురువారం రాత్రి భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామం దుర్గా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా లడ్డు వేలంపాటలో రూ. 1లక్ష 7వేలకు బొల్లంపల్లి తిరుపతి శ్రీలత దంపతులు దక్కించుకుని ఆనందం వ్యక్తం చేశారు.

# యువ శాస్త్రవేత్తకు మద్దతు తెలిపిన స్వర్గం సహస్ర



**పోచమ్మమైదానం, అక్టోబర్ 7, ప్రభాతవార్త**
పోచమ్మమైదానంలో ఓ ప్రైవేట్ హాల్‌లో లయన్స్ క్లబ్ భద్రకాళి అధ్యక్షులు, జీటీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముద్దుబిడ్డ గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం రంగశాయిపేటకు చెందిన స్వర్గం సునీల్ యుఎస్ఏ కూరుతు స్వర్గం సహస్ర ఒరెగాన్‌లోని ఫోర్ట్ సత్తాచాటే విధంగా వ్యవసాయ రంగ అభివృద్ధి మీద పలు పరిశోధనలు చేసి ఆధునిక వ్యవసాయం అధిక దిగుబడులు రైతులకు ఉపయోగపడే విధంగా కొన్ని మెలకువలు కనిపెట్టి వాటిని వీడియో లింక్ ద్వారా వివరించడం జరిగింది. ఇందులో భాగంగా యూఎస్ఏ 2022 యువ శాస్త్రవేత్త ఫైన్‌లో ఇంప్రూవింగ్ లైఫ్ అవార్డుకు తెలంగాణ ముద్దుబిడ్డ ఎంపిక కావడం గర్వకారణం అని అక్టోబర్ 14 వరకు జరిగే ఓటింగ్ ప్రక్రియలో ప్రతి ఒక్కరు పాల్గొని భారతీయ ఐక్యతను చాటుతూ ఓటు పై క్లిక్ చేసి మద్ధతు తెలపాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# సుగంధ ద్రవ్యాల జాతీయ సదస్సులో నడికూడ ఎఫ్పీవో డైరెక్టర్‌లు

**నడికూడ,ప్రభాతవార్త:** జాతీయ సుగంధ ద్రవ్యాల అవగాహన సదస్సు ముంబైలో హాలీడే ఇన్ హోటల్ జరగగా ఈ సమావేశానికి నడికూడ మండల ఎఫ్పీవోలు నారగాని రమేష్, వీరమల్ల మల్లారెడ్డి, బియ్యాల ప్రశాంత్ పాల్గొన్నారు.సుగంధ ద్రవ్యాల పంటల సాగుపై ఈ సమావేశంలో అవగాహన కల్పించారని వారు తెలిపారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బండి సంజయ్



**సంగెం, అక్టోబర్ 7, ప్రభాతవార్త**
సంగెం మండలం తీగరాజుపల్లి గ్రామానికి చెందిన మామునూర్ 4వ బెటాలియన్‌లో రిటైర్డ్ ఏఎస్ఐ రంగరాజు ప్రకాష్ పటేల్, సతీమణి రంగరాజు పద్మావతి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా చివరి దశదినకర్మ సంధర్భంగా శుక్రవారం తెలంగాణ రాష్ట్ర బీజేపి అధ్యక్షులు, కరీంనగర్, ఎంపీ బండి సంజయ్ పటేల్ హాజరై మృతకుటుంబాన్ని పరామర్శించి పద్మావతి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శోకాత్పాతర్యంలో ఉన్న మృతురాలి కుటుంబ సభ్యులని ఓదార్చి రాష్ట్ర బీజేపి ఎల్లవేళలా అండగా ఉంటుందని అధైర్యం చెంద్దవద్దని తెలంగాణ రాష్ట్ర బీజేపి కుటుంబాలకు బీజేపి కేంద్ర ప్రభుత్వం వెన్నంటి ఉంటుందని, మనోధైర్యం కల్పించారు. పరామర్శించిన వారిలో వరంగల్ జిఆల్ల బీజేపి అధ్యక్షులు కొండేటి శ్రీధర్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, హన్మకొండ బీజేపి జిల్లా అధ్యక్షులు రావు పద్మ, పరకాల నియోజకవర్గ బీజేపి ఇంచార్జ్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, వరంగల్ తూర్పు నియోజకవర్గ బీజేపి ఇంచార్జ్ కుసుమ సతీష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల బీజేపి అధ్యక్షులు బుట్టికుమారస్వామి, సంగెం మండల ఐటీ సోషల్ మీడియా కన్వీనర్ రంగరాజు కృష్ణ పటేల్, సంగెం మండల నాయకులు తక్కళ్లపెల్లి వెంకటేశ్వర్ రావు, తీగరాజుపల్లి గ్రామ అధ్యక్షులు రాంజీ నాయక్ తదితర మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## సోమన్న ఆలయంలో కూడా చైర్మన్‌పూజలు

**పాలకుర్తి, అక్టోబరు 7, ప్రభాతవార్త:**
పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వరంగల్



కూడా చైర్మన్ సంఘం రెడ్డి సుందర్ రాజ్‌యాదవ్ దంపతులు శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాన్ని అర్చకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సీఐ వి.చేరాలు, ఆలయ ఈవో రజనీకుమారి, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పారా మిలటరీ ఎంప్లాయిస్ సొసైటీ ఎన్నిక

**జఫర్‌గడ్, అక్టోబరు 7, ప్రభాతవార్త:**
మండల పారామిలిటరీ ఎంప్లాయిస్ సొసైటీ మండల అధ్యక్షులుగా



ఐలపాక రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జనగామ జిల్లా ఎంప్లాయిస్ సొసైటీ అధ్యక్షులు దేగల సంపత్ తెలిపారు. ఈసందర్భంగా ఐలపాక రమేష్ మాట్లాడుతూ సైనికులు సరిహద్దుల్లోనే కాదని అంతర్గత దేశంలోనూ సమాజ సేవచేయడంతోపాటు సైనికుల కుటుంబాల సంక్షేమంకోసం పాటు పడుతామని పేర్కొన్నారు. పారామిలటరీ ఎంప్లాయిస్ సొసైటీ జనగామ జిల్లా సైనికులకు ఐలపాక రమేష్ కృతజ్ఞతలు తెలియచేశారు.

## తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నాయకులు

**బచ్చన్నపేట, అక్టోబరు 7, ప్రభాతవార్త:**
మండలకేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ విజయలతను బీజేపీ మండలనాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా తహీసల్దార్‌ను బీజేపీ మండల అధ్యక్షుడు సద్దిసోమిరెడ్డి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, బీజెవైఎం మండల అధ్యక్షుడు బంగారు మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు శీలంకోటి రాజు, కనకయ్యగౌడ్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పలువురి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ కడియం

**జఫర్‌గడ్, అక్టోబరు 7, ప్రభాతవార్త:**
జఫర్‌గడ్ మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో వార్డుసభ్యురాలు నంద్యాల సత్యవతి, ఉప్పుగల్ గ్రామంకు చెందిన మాజీ ఎంపీపీ గాదెపాక అయోధ్య తండ్రి మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా తమ్మడపల్లి గ్రామంలోని సభ్యురాలు మృతిచెందడంతో మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గత రెండురోజుల క్రితం మాజీ ఎంపీపీ గాదెపాక అయోధ్య తండ్రి పౌల్ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే జఫర్‌గడ్ మండలంలోని సూరారం గ్రామానికిచెందిన రేవూరి రమేష్ రోడ్డు ప్రమాదానికి గురికాగా ఆయనను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, పీఏసీఎస్‌చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, ఎంపీటీసీ ఎడ్లవెంకటస్వామి, సర్పంచ్‌లు అన్నపు పద్మఅశోక్, జైపాల్‌రెడ్డి, మల్లయ్య, నాయకులు రాజేష్‌నాయక్, మోహన్‌రావు, యాదగిరి, సుధాకర్‌బాబు, పెద్దిరెడ్డి, ప్రభాకర్,జగన్ తదితరులు పాల్గొన్నారు.



## యువత స్వయం ఉపాధిరంగాలలో రాణించాలి

**బచ్చన్నపేట, అక్టోబరు 7, ప్రభాతవార్త:**
యువకులు స్వయంగా స్వయంఉపాధి రంగాలలో రాణించాలని జనగామ జిల్లారైతుబంధు అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఎస్ఎస్‌బిల్డింగ్ ప్లానర్స్, జీపీ పర్మిషన్, ప్లాన్ అండ్ సర్వేయర్ బ్లూప్రింట్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత సొంతంగా వ్యాపారంలో రాణించాలని కోరారు. బచ్చన్నపేట మండలకేంద్రంలో ప్రజలకు అందుబాటులో నూతనంగా నిర్మించబడే బిల్డింగ్‌ప్లానర్స్, జీపీ పర్మీషన్, ధరణి రిజిస్ట్రేషన్, బ్లూప్రింట్ మొదలైన సౌకర్యాలు అందించడం శుభపరిణామం అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి, నాయకులు గిరబోయిన అంజయ్య, బావండ్ల కృష్ణంరాజు, పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, గంగం సతీష్‌రెడ్డి, దూడల కనకయ్య, గ్రామసర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



## పాలకుర్తి రోడ్డు అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

**పాలకుర్తి, అక్టోబరు 7, ప్రభాతవార్త:**
పాలకుర్తి రోడ్డు అభివృద్ధి పనుల్లో తీవ్రమైన నిర్లక్ష్యం కొనసాగుతుందని సీపీఎం మండలకార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో నిర్లక్ష్యంగా వదిలేసిన అభివృద్ధి పనులను సీపీఎం పార్టీ ప్రతినిధులు సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా సారయ య్ మాట్లాడుతూ మూడేళ్లుగా రోడ్డు అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేస్తున్నాడని, అందువల్లనే పనులు పూర్తికాలేదని తెలిపారు. అధికారుల పర్యవేక్షణ కొరవడిందని, ప్రజాప్రతినిధులు పట్టించు కోవడంలేదని తెలిపారు. అభివృద్ధి పనులు త్వరగా పూర్తి కాకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతన్నారని తెలిపరాఉ. తక్షణమే పనుల పూర్తికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఆయనవెంట జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య తదితరులు



## జానపద బ్రహ్మ మామిండ్ల సాయిలును ప్రభుత్వం గుర్తించాలి

**పాలకుర్తి, అక్టోబరు 7, ప్రభాతవార్త:**
ఉద్యమాలగడ్డ పాలకుర్తికి చెందిన జానపద బ్రహ్మ కవి, కళాకారుడు మామిండ్ల సాయిలు కళాసాహిత్య చరిత్రను ప్రభుత్వం గుర్తించి జయంతి, వర్ధంతులను నిర్వహించాలని పలువురు సాహితీవేత్తలు కోరారు. శుక్రవారం మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో మామిండ్ల సాయిలు 22వ వర్ధంతిని కవులు, కళాకారులు ఐక్యవేదిక జనగామ జిల్లా ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ రాపోలు సత్యనారాయణ, సీనియర్‌జర్నలిస్ట్ మార్గం లక్ష్మీనారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో మామిండ్ల రమేష్‌రాజా, ఎం.భుజేందర్, జి.కృష్ణ, సోమనరసింహాచారి, సోమేశ్వరచారి, రాపాక విజయ్ సాయికిరణ్, మోకాటి రాంబాబు, నాగరాజు, మార్గం ఫౌండేషన్ వ్యవస్థాపకులు మార్గంసాయి, సోమసత్యం, రాపర్తి కొమురయ్య, సుదర్శన్ ప్రసాద్ పాల్గొన్నారు.



రమాదేవి, మండల యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శాగ సురేష్, జనగామ మార్కెట్ డైరెక్టర్ నూనెముంతల యాకస్వామి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందించిన వారాల

**రఘునాథపల్లి, అక్టోబరు 7, ప్రభాతవార్త:**
తెరాస పార్టీ రఘునాథపల్లి మండల అధ్యక్షుడు వారాల రమేష్ ఇటీవల వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామిని దర్శించుకోగా స్వామివారి ప్రసాదాన్ని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యకు అందచేశారు. శుక్రవారం ఎమ్మెల్యే రాజయ్యను పార్టీ నాయకులతో వారాల రమేష్ ఎమ్మెల్యేను కలిసి ప్రసాదం అందించి దసరా శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్ మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షులు గొరిగెరవి, మండల ప్రధాన కార్యదర్శి ముసిపట్ల విజయ్, మండల సమన్వయకర్త మడ్లపల్లి సునిత, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి వెంకటేశ్‌యాదవ్, నాయకురాలు దొనికెల



# అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలవాలి

**-భూపాలపల్లి డిఎస్పి అడ్లూరి రాములు**
**-మావోయిస్టు నేత సుధాకర్‌కు పిలుపు**
**-సుధాకర్ తల్లికి నిత్యావసర వస్తువుల పంపిణీ**
**-రూ.5లక్షల రివార్డుతో పాటు, దళితబంధు ఇప్పిస్తామని హామీ**
**-కొడుకా లొంగిపో.. తల్లి రాజ పోచమ్మ**



*చిట్యాల, అక్టోబర్ 7, ప్రభాతవార్త*

మావోయిస్టు సిద్ధాంతాలను నమ్మి తెలిసి తెలియక పార్టీలో చేరి సమాజానికి దూరంగా ఉంటున్న మావోయిస్టులు స్వచ్ఛంధంగా లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని భూపాలపల్లి డిఎస్పి అడ్లూరి రాములు పిలుపునిచ్చారు. ఈమేరకు మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన మావోయిస్టు నేత సిరిపల్లి సుధాకర్ అలియస్ మురలి తల్లి రాజ పోచమ్మను డిఎస్పి రాములు, సిఐ వెంకట్, ఎస్ఐలు కృష్ణ ప్రసాద్, శాఖాన్‌లతో పాటు పోలీస్ సిబ్బంది కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దయానీయస్థితిలో ఉన్న రాజ పోచమ్మకు 25కిలోల బియ్యం, రూ.5వేల విలువ చేసే నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ..కాలం చెల్లిన మావోయిస్టు సిద్ధాంతాలతో రాజ్యాధికారం సాధిస్తామని అనుకోవడం అవివేకమన్నారు. సుధాకర్ తన తండ్రి మరణానంతరం మావోయిస్టు పార్టీలో చేరి తల్లికి 20ఏండ్ల పాటు దూరంగా ఉన్నాడని తెలిపారు. తల్లిదండ్రుల బాగోగులు చూసుకోవాల్సింది జన్మనిచ్చిన కుమారుల బాధ్యత అని గుర్తు చేశారు. కాటికి కాలు చాపి అపహన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న తల్లికి సేవ చేయడానికి లొంగిపోవాలని కోరారు. సుధాకర్ అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలవాలని, అతనిపై ఉన్న రివార్డు రూ.5లక్షలతో పాటు పురావాసం, దళితబంధు ఇస్తామని డిఎస్పి హామీ ఇచ్చారు. అయితే మావోయిస్టు నేత సుధాకర్ కొత్తగూడెం జిల్లా దండకారణ్య స్పెషల్ జోనల్ సౌత్ బస్తార్ డివిజనల్ కమిటీ మెంబర్‌గా పని చేస్తున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈసందర్భంగా మావోయిస్టు నేత సుధాకర్ తల్లి రాజ పోచమ్మ తన కొడుకు లొంగిపోయి అందరితో కలిమిడిగా తిరుగాలని కోరుకుంటూ కంటతడి పెట్టింది.




## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

*టేకుమట్ల, అక్టోబర్ 07, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన ఊటూరి శంకర్ గత కొన్ని సంవత్సరాల క్రితం మరణించగా తనతో చదువుకున్న తోటి స్నేహితులు జెడ్పిపిహెచ్ఎస్ 1999-2000 విద్యా సంవత్సరాంలో విద్యను అభ్యసించిన స్నేహితులు, శంకర్ కుటుంబ సభ్యులను కలిసి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో దాసరి కుమారస్వామి, వంగ నరేష్, ఎండి రహీం పాషా, కొలుగూరి రాజేందర్, శ్రీనివాస్, మహేందర్, సదానందం, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఏఈగా బాధ్యతలు స్వీకరించిన ప్రమోద్

*మొగుళ్లపల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త*

మండల నూతన విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా అడ్డగట్ల ప్రమోద్ బదిలీపై వేరే జిల్లాకు వెళుతున్న శంకరయ్య నుండి శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ పని చేసిన అస శంకర్ పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలానికి బదిలీపై వెళ్లారు. ఉద్యోగుల సహకారంతో మండలంలో ఎలాంటి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా శక్తి వంచనా లేకుండా కృషి చేస్తానని తెలిపారు.



## రైతుసమితి కన్వీనర్‌కు ఘన సన్మానం

*మహాముత్తారం, అక్టోబర్ 7, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల రైతు సమితి కన్వీనర్ మార్క రాము గౌడ్‌ను రైతుబంధు అధ్యక్షులు ఇంజె మహేందర్ జి పదవి బాధ్యతలు చేపట్టగా శుక్రవారం మార్క రాము గౌడ్‌ను వారు శాలువాతో ఘనంగా సన్మానించారు. మండలంలో రైతుల సమస్యలు పరిష్కరించేందుకు ముందుండాలని సూచించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మహదేవపూర్ ఎంపిపి బన్సోడ రాణిబాయి-రామారావు, రూపనాయక్, దన్నునాయక్, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదులపై కళా ప్రదర్శన

*టేకుమట్ల, అక్టోబర్ 07, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని పెద్దంపల్లి గ్రామంలో సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎర్రన్న కళాబృందం శుక్రవారం కళా ప్రదర్శన చేశారు. సమాచార పౌర సంబంధాల శాఖ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్, మిశ్రా ఆదేశానుసారం ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆహారం, సీజనల్ వ్యాదుల వల్ల ప్రజలే రోగాల గురించి కళా ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ చిట్యాల వసంత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు అత్యంత ప్రాధన్యతనిస్తూ పరిపాలన కొనసాగిస్తున్నారని, ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ చిట్యాల వసంత అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల వసంత ఎర్రన్న కళాబృందం సభ్యులు డాక్టర్ వెన్నెల శ్రీనాథ్, మంకాల యాకుబ్, నెల్లుట్ల సుమన్, పడిదం రాజేందర్, ఎండి ఖలీల్ పాషా, బిర్రు మహేందర్, కందగట్ల విజయ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యంపై సర్పంచ్‌ల సమరభేరి

**-వాహనం పట్టివేత.. ఎక్సైజ్ శాఖకు అప్పగింత**
**-సిండికేట్ ఎత్తివేతకు డిమాండ్**
**-ఎమ్మార్పి ధరలకే మద్యం విక్రయించాలి..**
**-కల్తీ మద్యాన్ని అరికట్టాలని డిమాండ్**

*చిట్యాల, అక్టోబర్ 7, ప్రభాతవార్త*



కల్తీ మద్యంపై మండలంలోని సర్పంచ్‌లు సమర శంఖం పూరించారు. మద్యం వ్యాపారస్తులు సిండికేట్‌గా మారి ఎమ్మార్పి ధరల కన్నా అధిక ధరలకు విక్రయిస్తున్నారని మండిపడ్డారు. కల్తీ మద్యాన్ని అరికట్టేంత వరకు, ఎమ్మార్పి ధరలు అమలయ్యేంత వరకు తమ ఉద్యమం ఆగదని సర్పంచ్‌ల ఫోరం మండలం అధ్యక్షుడు కామిడి రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శపథం చేశారు. అనుకున్నదే తడావుగా శుక్రవారం గ్రామాల్లోకి వెళ్లిన మద్యం వాహనాన్ని పట్టుకొని కల్తీ మద్యం సీసాలను గుర్తించినట్లు చెప్పారు. గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టుషాపులను ఏర్పాటు చేసి కల్తీ మద్యం వ్యాపారం జోరుగా కొనసాగిస్తూ మద్యం ప్రియుల జేబులను గుల్ల చేస్తున్నారని మండిపడ్డారు. కల్తీ మద్యం వ్యాపారంపై ఆగ్రహించిన సర్పంచ్‌ల ఫోరం గురువారం కేవలం ప్రకటనలతో వెల్లడించింది. అంతటితో ఆగకుండా సుమారు 20మంది సర్పంచ్‌లు తొలుత మండల పరిషత్ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఎక్సైజ్ అధికారులను పిలిపించి పిర్యాదు చేయాలని, గ్రామాల్లో వెలసిన బెల్టుషాపులను నియంత్రించాలని అటు ఎక్సైజ్, మండల పరిషత్ కార్యాలయంలో వినతి పత్రాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. మద్యం దిగుమతి చేసేందుకు వ్యాపారస్థుల వాహనం జడలపేటకు చేరుకుందని సమాచారం అందడంతో ముకుమ్మడిగా వెళ్లి వాహనాన్ని పట్టుకున్నట్లు సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి భాస్కర్, సర్పంచ్‌లు దామరబోయిన నారాయణ రావు, ముకిరాల మధు వంశీ కృష్ణ తెలిపారు. పరిశీలించి చూడగా కతీంత మద్యం ఉన్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. అనంతరం పట్టుకున్న వాహనాన్ని ఎక్సైజ్ శాఖ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. ఏది ఏమైనా సర్పంచ్‌లు ముకుమ్మడిగా మద్యం వ్యాపారంపై కన్నెర్ర చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## అటవీశాఖ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్7:*



వన్యప్రాణుల వారోత్సవాల్లో భాగంగా మణుగూరు అటవీశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మణుగూరు అటవీశాఖ కార్యాలయం నుంచి సురక్షా బస్టాండ్ వరకు అక్కడి నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్వో ద్వాలియా, సెక్షన్ ఆపీసర్లు ముజీబుద్దీన్, సలూజ, బీట్ ఆఫీసర్లు వెంకటేశ్వర్లు, లకుపతి తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీబీలు సమాచారం ఇవ్వాల్సిందే

**- పథకాలు, లబ్దిదారులు, సిబ్బంది వివరాలపై అభ్యంతరం లేదు**

**- తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ ఆదేశాలు**

*కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:*



సమాచార హక్కు చట్టం పరిధిలోకి రామంటూ తప్పించుకోజూసిన కో ఆపరేటీవ్ బ్యాంకులకు తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ షాకిచ్చింది. వివిధ పథకాల లబ్దిదారుల వివరాలు సహకార సంఘం సిబ్బంది, చైర్మన్, డైరెక్టర్ల వివరాలు అన్ని ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన వివరాలు కాబట్టి సమాచర హక్కు చట్టం కింద వివరాలు అడిగితే ఇవ్వాల్సిందేనని సమాచార కమీషనర్ మహ్మద్ అమీర్ ఆదేశాలు జారీ చేశారు. భద్రాద్రి జిల్లాకు చెందిన అంతర్జాతీయ మానవహక్కులు, నేర నిరోధక సభ్యుడు గంగాధర కిషోర్ కుమార్ ఖమ్మం జిల్లా డీసీసీబీకి 2019లో ములకలపల్లి, టేకులపల్లి మండలాల పరిధిలో సహకార సంఘం నుంచి వివరాలు కావాలని సమాచార హక్కు చట్టం కిందధరఖాస్తు చేశాడు. అయితే ఖమ్మం జిల్లా డీసీసీబీలోని పౌర సమాచార అధికారి అడిగిన సమాచారం ఇవ్వడానికి నిరాకరించారు. సమాచార హక్కు చట్టం పరిధిలోకి డీసీసీబీలు రావంటూ సమాధానం ఇచ్చారు. ధరఖాస్తు దారుడు మొదటి అప్పీలు చేసినా మొదటి అప్పిలేట్ అధికారి కూడా పౌర సమాచార అధికారిని సమర్థించారు. అయితే ధరఖాస్తు దారుడు తెలంగాణ రాష్రన టసమాచార కమీషన్‌ను ఆశ్రయించాడు. సహకార సంఘంలో ప్రభుత్వ పథకాల ద్వారా గేదెలు, ట్రాక్టర్లతో పాటు అనేక రకాలుగా లబ్దిపొందడంతో పాటు పంట రుణాలు, వారి మాఫీలు కూడా ప్రభుత్వ ప్రమేయంతో జరుగుతున్నాయని, రైతులకు ఇచ్చే పంట రుణాలకు సంబంధించిన భూముల వివరాలు అన్ని రెవెన్యూశాఖ వారిచే ధృవీకరించబడి ఉననందునే సదరు డీసీసీబీలు తమ కార్యకలాపాలు సాగిస్తున్నాయని కమీషన్ ముందు వివరించాడు. అంతేకాకుండా సహకార సంఘాలు ప్రత్యక్షంగా ప్రజలతో ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తున్నందున ఇలాంటి కార్యాలయాల్లోని శాశ్వత, తాత్కాలిక సిబ్బంది, చైర్మన్, డైరెక్టర్ల వివరాలు దాచిపెట్టడంలో అర్థం లేదని, అసలు ధరఖాస్తులో అడిగిన సమాచారం ఏది గోప్యత ప్రమాణాల పరిధజలోకి రాలేదని, ఈ కారణంగానే కోరిన సమాచారం ఉచితంగా ఇప్పించాలని కమీషన్‌కు వివరించారు.

## ఏరియాలో అథ్లెటిక్స్, త్రోబాల్ పోటీలు ప్రారంభం

*కొత్తగూడెం స్పోర్ట్స్, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:*

డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో డిపార్ట్‌మెంటల్ అథ్లెటిక్స్, త్రోబాల్ పోటీలు ప్రారంభించారు. రుద్రంపూర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో జరిగిన పోటీలను డీజీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు ప్రారంభించారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని, ఏరియాకు రీజినల్ స్థాయి, కంపెనీ స్థాయిలో అధిక సంఖ్యలో బహుమతులు గెలిచి కొత్తగూడెం ఏఇరయా ప్రతిభ చూపాలని కోరారు. అజయ్, రాజశేఖం రావు, మహేష్, శ్రీనివాస్‌రెడ్డి, సాగర్, వినయ్, అశోక్‌లు పాల్గొన్నారు.



## బాధిత బాలిక ఆపరేషన్‌కు రూ.4లక్షలు ఎల్‌వోసీ అందజేత

*ములకలపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త :*



మండల పరిధిలోని పాత గుండాలపాడు గ్రామానికి చెందిన మానస అనే బాధిత బాలికను అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు హైదరాబాద్‌లో శుక్రవారం పరామర్శించారు. ఇటీవల మండల పర్యటనలో గుండాలపాడు గ్రామంలో బాలిక తండ్రి ఆమె సమస్యను ఎమ్మెల్యేకు వివరించగా స్పందించిన ఆయన తక్షణమే దారి ఖర్చుల నిమిత్తం రూ.25వేలు అందించారు. అనంతరం హైదరాబాద్‌లోని ఏషియన్ వ్యాస్కులర్ ఆసుపత్రికి ఆ బాలికను తరలించగా తాజాగా ఆమెను ఎమ్మెల్యే పరామర్శించి వైద్యులకు మెరుగైన శస్త్రచికిత్స చేయాలని సూచించారు. ఆ బాలికకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.4లక్షల ఎల్‌వోసిని కుటుంబసభ్యులకు అందజేశారు. దీంతో తల్లిదండ్రులు,స్థానికులు ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు.

## జాతీయ మైనార్టీ సభ్యురాలిని కలిసిన నాయకలు

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:*

జాతీయ మైనార్టీ సభ్యురాలు సయ్యద్ షహజాది బేగంను టీఆర్ఎస్ జిల్లా నాయకుడు, ఏఎస్‌జే కమిటీ అధ్యక్షుడు ఎండీ రజాక్ మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని ముస్లీం నాయకులు, ముస్లీం మతపెద్దలతో కలిసి జిల్లాలోని ముస్లీంల సమస్యలను పరిష్కరించాలని వారి సంక్షేమం కోసం పాటుపడాలని రెప్రసంటేషన్ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో షాదీఖానా చైర్మన్ అన్వర్, గౌస్, మజీద్, ఆరీఫ్‌కాన్, జానీ, ఖయ్యూం, శమీ, అమీర్‌ఖాద్రీ, ముస్లీం మతపెద్దలు పాల్గొన్నారు.



## కేంద్ర పెట్రోలియం స్టాండింగ్ కమిటీ సభ్యులుగా వద్దిరాజు

*కొత్తగూడెం, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:*



కేంద్ర పెట్రోలియం సహజవాయుడు, నిక్షేపాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎంపీ రవిచంద్రను ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**- జాతీయ మైనార్టీ కమీషన్ సభ్యులు షహజాదీబేగం**

*కొత్తగూడెం, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:*




జాతీయ మైనార్టీ కమీషనర్ దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జాతీయ మైనార్టీ కమీషన్ సభ్యులు షహజాదీబేగం అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మైనార్టీ, బ్యాంకు, పాలిటెక్నిక్, మహిళా శిశు సంక్షేమం, విద్యాశాఖ, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, రెవెన్యూ శాఖల అధికారులతో మైనార్టీల సంక్షేమానికి మైనార్టీ, ఇతర శాఖల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమపథకాల అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రధానమంత్రి 15 సూత్రాల పథకాలు అమలుకు జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా కమిటీ ఏర్పాటు చేయాలని, కమిటీ ఏర్పాటు తరువాత పథకాలు అమలుపై నెలవారి సమీక్షలు నిర్వహించి ప్రగతి నివేదికలు అందించాలన్నారు. ప్రతీ మండలంలో మైనార్టీ జనాభా, మైనార్టీ విద్యార్థుల సంఖ్య, షాదీముబారక్ ద్వారా ఆర్థిక సాయం మంజూరు చేసిన లబ్దిదారుల జాబితా తహసీల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉండాలని అన్నారు. షాదీముబారక్ ద్వారా ఆర్థిక సాయం అందించిన లబ్దిదారుల వివరాలతో పాటు మైనార్టీలకు మంజూరు చేసిన ముద్ర, వ్యవసాయ తదితర రుణాలకు సంబంధించిన జాబితాను అందజేయాలని ఆదేశించారు. సమావేశానికి గైర్హాజరైన వక్ఫ్‌బోర్డు సెక్రటరీకి షోకాజ్ నోటీసు జారీ చేసి వివరణ పంపాలని మైనార్టీ అధికారిని ఆదేశించారు. మసీదులకు, చర్చీలకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందించేందుకు రిజిస్ట్రేషన్లు చేయాలని మైనార్టీ అధికారికి సూచించారు. ప్యూన్‌బస్తీలో ఆక్రమణకు గురైన 3 ఎకరాలు షాదీఖానా భూ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తహసీల్దార్‌ను, మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. 15 రోజుల్లో సమస్య పరిష్కారం కాకుండా ఢిల్లీకి రావాల్సి ఉంటుందని, కమిషన్ దృష్టికి వస్తే తప్ప ఎందుకు సేమస్య పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు, మహిళా శిశు సంక్షేమ అధికారి వరలక్ష్మీ, డీఈవో సోమశేఖరశర్మ, ఎల్‌డీఎం శ్రీనివాస్, ఆర్డీవో అశోక్ చక్రవర్తి, ఆర్డీవో స్వర్ణలత, మైనార్టీ నాయకులు యాకూబ్‌పాషా, రియాజ్, అన్వర్, సాధిక్, ఎంఏ ఖురేషి, ఆరీఫ్‌ఖాన్, గెర్షోమ్‌లు పాల్గొన్నారు.

## పలు శుభకార్యక్రమాల్లో పాల్గొన్న కొత్వాల

*పాల్వంచ, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:*

పాల్వంచ మండలం జగన్నాథపురం శ్రీజగదాంబ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం బోధ కార్తీక్‌రెడ్డి, దివ్య దంపతుల పుత్రులు పూర్విక్‌రెడ్డి మొదటి పుట్టినరోజు వేడుకల్లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు. అదే విధంగా పాత పాల్వంచ నాయి బ్రాహ్మణ సంఘానికి చెందిన సోముల పల్లి చుక్కమ్మ (85) అనారోగ్యంతో మరణించడంతో ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట కందుకూరి రాము, గంధం నరసింహారావు, ధూళిపాల కుమారస్వామి, గోపాలకృష్ణ, వెంకటరెడ్డి, యలమద్ది రవి, కటారు చంద్రశేఖర్, చారుగుండ్ల వెంకటేశ్వర్లు, బొందిలి రాంబాబు, మండల సత్యనారాయణ, సోములపల్లి పుల్లయ్య, సత్యనారాయణ, నాగేంద్రం, బొమ్మకంటి వెంకన్నలు పాల్గొన్నారు.



## అర్హులైనవారికి ప్రభుత్వం ఫించన్లు మంజూరు చేయాలి

**- మండల వైస్ ఎంపీపి యల్ది మల్లయ్య గౌడ్**

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 07, ప్రభాతవార్త:*

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఫించన్లు మంజూరు చేయాలని మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షులు యల్ది మల్లయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని అమనగల్ గ్రామంతో పాటు బలరాం తండా గ్రామ పంచాయితీలో జెడ్పీటీసి లునావత్ ప్రియాంకతో కలిసి నూతనంగా



మంజూరైన ఫించను కార్డులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు 57 సం॥లు నిండిన వారికి వృద్ధాప్య ఫించను ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు పూర్తి స్థాయి లో అమలు చేయకుండా నామమాత్రంగానే మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అనేకమంది అర్హులైన లబ్ధిదారులు ఫించన్ల మంజూరు కొరకు అధికారుల చుట్టూ తిరుగుతున్నారని ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి ఫించన్లు మంజూరు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పూజారి మంగమ్మ, ఇస్లావత్ నీలవేణి, పంచాయితీ కార్యదర్శులు ఉపేందర్, నరేష్, ఉపసర్పంచ్ అనిల్, వార్డు సభ్యులు శోభ, దస్రు, దామోదర్, ఐలయ్య, శ్రీను, పూజారి వెంకన్న, హరి, పాల్గొన్నారు.

## కృష్ణయ్య మృతి పార్టీకి తీరని లోటు

**- సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ్ సారధి**

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 07, ప్రభాతవార్త:*

అమరజీవి ధర్మన్న కాలనీ మాజీ సహాయ కార్యదర్శి బోళ్ల కృష్ణయ్య మృతి చెందడం బాధాకరమని ఆయన మృతి పార్టీకి తీరని లోటని సిపిఐ



జిల్లా కార్యదర్శి విజయ్ సారధి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ధర్మన్న కాలనీలో మృతి చెందిన కృష్ణయ్య మృతదేహానికి పార్టీ నాయకులతో కలిసి పార్టీ జెండాను కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కృష్ణయ్య ధర్మన్న కాలనీ కార్యదర్శిగా సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యునిగా పనిచేసి ప్రజాసమస్యలపై ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్, పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, రేశపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సామలక్ష్మి, ఎండీ ఫాతిమా, రవీందర్, మంద శంకర్, తండ శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## పశువులు వింత వ్యాధితో బెంబేలెత్తుతున్న రైతులు

*మరిపెడ, అక్టోబర్ 07, ప్రభాతవార్త:*

మండలంలోని వీరారం గ్రామంలోని రైతులు దుస్స చిన్నలాలు, దుస్స పెద్ద నర్సయ్య, బొల్లం చిన్న నర్సయ్యకు చెందిన పశువులకు వింత వ్యాధి సోకింది. పశువులు సరైన నీరు, మేత మేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పశువుల శరీరంపై దద్దులు వచ్చి భరించలేకపోతున్నాయని రైతులు వాపోతున్నారు. పశువైద్యాధికారులను సంప్రదించడంతో వారు పశువులను ఆసుపత్రికి తీసుకురమ్మనడంతో అది సాధ్యం కాదని ఆవేదన వ్యక్తం చేస్తున ఆనరు. ఇప్పటికైన పశువైద్యాధికారులు స్పందించి మా గ్రామానికి చేరుకొని పశువులను పూర్తి స్థాయిలో పరీక్షించి వైద్యం సకాలంలో అందించి పశువులను ఈ వింత వ్యాధి నుండి రక్షించాలని గ్రామ రైతులు కోరుతున్నారు.



## పద్మ కుటుంబానికి న్యాయం చేయాలి

**- కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య**

*మరిపెడ, అక్టోబర్ 07, ప్రభాతవార్త:*

నాగవెల్లి పద్మ కుటుంబానికి న్యాయం చేయాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం



మండలంలోని ఎడ్జర్ల గ్రామంలోని నాగవెల్లి పద్మ కుటుంబాన్ని కెవిపిఎస్ నాయకులు, ఐద్వా సంఘం నాయకులు సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ రోజున పద్మకు బహుమతులు ఇవ్వమని అడిగినందుకు స్థానికులు బిసి మహిళ (మంగళి కులం) అని చూడకుండా చెప్పులతో దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడడం, హేళన చేయడం సరికాదన్నారు. దాడి చేసిన వారిని గుర్తించి సమగ్రమైన పూర్తి విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. లేనిపక్షంలో సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కె. ఉప్పలయ్య, రాంబాబు, గోపి మధుసుధన్, రమేష్, రంజిత్, పాల్గొన్నారు.

## డోర్నకల్‌లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తాం

**- వస్రాంతండాలో భారీ చేరికలు**

**- టిపిసిసి సభ్యులు మాలోత్ నెహ్రూనాయక్**

*కురవి, అక్టోబర్ 07, ప్రభాతవార్త:*

డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కంచుకోటను కాపాడుకుంటూ పూర్వ వైభవం తీసుకువస్తామని టిపిసిసి సభ్యులు మాలోత్



నెహ్రూనాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని తాళ్ల సంకీస గ్రామ శివారు వస్రాం తండలో అధికార పార్టీకి చెందిన కార్యకర్తలు సుమారు 20 కుటుంబాలు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు అనేకమంది నాయకులు, కార్యకర్తలు మొగ్గుచూపుతున్నారని, త్వరలో మరిన్ని చేరికలు చేరే అవకాశముందన్నారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికి న్యాయం జరగలేదని ప్రతి కుటుంబానికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వద్దుల మహేందర్ రెడ్డి, శ్యామల శ్రీనివాస్, కర్ణావత్ గాంధీ, ఆంగోతు బాలక్రిష్ణ, శ్రీనివాస్, వెంకన్న, గుగులోతు నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## బిందేతీర్థంతో వైభవంగా శ్రీవెంకటేశ్వరస్వామికి తిరుమంజన సేవ

*గార్ల, అక్టోబర్7 ప్రభాతవార్త:*

వేదపండితుల వేదమంత్రాల, సన్నాయి మేళతాళాల నడుమ స్థానిక పాఖాల యేటి గంగాజలం బిందేద్వారా తెచ్చిన తీర్థాన్ని శ్రీవెంకటేశ్వరస్వామికి అభిషేకం (తిరుమంజనసేవ) చేసి పెండ్లీకుమారునిగా వైభవంగా ముస్తాబు చేశారు. తిరుమల తిరుపతి నుండి స్వయానా వెంకటేశ్వరస్వామి వేటమార్గాన వచ్చి మండల పరిధి మర్రిగూడెం గ్రామసమీపాన కోరుకున్న భక్తులకు కొంగుబంగారంగా వెలసిన శ్రీవేట వెంకటేశ్వరస్వామి నేటి శనివారం నుండి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆనవాయితీగా శుక్రవారం స్వామివారికి బిందే తీర్థం తీసుకరావడం జరిగింది. ప్రతియేటా ఆయనవాయితీగా జరుగుతున్న ఈకార్యక్రమంలో దేవాదాయ ధర్మదాయశాఖ జిల్లా కార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత, ఆలయ కమిటి చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, కమిటి సభ్యులు, మేజర్‌పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, అర్చకులతో కలిసి సన్నాయి, మేళతాళాలతో పాఖాలయేటిని చేరుకున్నారు. ఈసందర్భంగా వేదపండితులు వేదమంత్రాలు ఉచ్చారణతో ప్రత్యేక పూజలు నిర్వహించి గంగాజలాన్ని బిందేతీర్థంగా తీసుకొని ప్రధాన పురవీధుల గుండా ప్రదర్శించుకుంటు స్వామివారి ఆలయాన్ని చేరుకున్నారు. ఆలయంలో సన్నాయి, మేళతాళాలు నడుమ వేదపండితులు వేదమంత్రాల ఉచ్చరిస్తు స్వామి వారిని బిందేతీర్థంతో అభిషేకం చేశారు. పట్టువస్త్రాలు సమర్పించి, పూలమాలలతో వైభవంగా అలంకరించి పెండ్లీకుమారునిగా ముస్తాబు చేశారు. మర్రిగూడెం స్వామివారి ఆలయ కల్యాణమండపంలో 9న ఆదివారం భూదేవి, శ్రీదేవిలతో కన్నుల పండువగా నిర్వహించనున్న కళ్యాణ మహోత్సవానికి శనివారం సాయంత్రం స్థానిక ఆలయం నుండి మేళతాళాలతో ప్రత్యేక రథంపై బయలు దేరనున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటి ప్రధాన కార్యదర్శి మాళోత్ రమేష్, పుల్లఖండం రమేష్‌బాబు, శ్రీనివాసగుప్తా, పానుగంటి రాధాకృష్ణ, రామారావు, తిరుమల తిరుపతి దేవస్థాన ప్రచార కమిటి సభ్యులు మాళోత్ రాములునాయక్, వంశపారంపర్య అర్చకులు యాదగిరిస్వామి, రాముస్వామి, శ్రీధర్‌స్వామి, రామస్వామి, కాందూరి లక్ష్మీనారాయణ చారీలు, భక్తులు, తదితరులున్నారు.





# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## కొనసాగుతున్న జీవిత భీమా సిబ్బంది సమ్మె

*మహబూబాబాద్, అక్టోబర్ 07, ప్రభాతవార్త:*

గత కొన్ని రెజులుగా జీవిత భీమా సంస్థలో (ఎల్ఐసి) పనిచేస్తున్న సిబ్బందుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం పరిష్కారం చేయాలని కోరుతూ సమ్మకు దిగారు. దీంతో శుక్రవారం జిల్లా కేంద్రంలోని జీవిత భీమా సంస్థ



కార్యాలయంలో ప్రతి శుక్రవారం చేపట్టే నిరసన కార్యక్రమంలో భాగంగా ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వరంగల్ డివిజన్ లియాఫీ ట్రెజరర్ బెల్లంకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ పాలసీదారులు సంస్థలో పనిచేస్తున్న ఏజెంట్ల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఇప్పటికైనా జీవిత భీమా సంస్థపై ప్రజలకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ సందర్భంగా సంస్థ సీనియర్ నాయకులు యర్నం శ్రీరాములు మాట్లాడుతూ పాలసీదారులపై జిఎస్టీ రద్దు చేయాలని, 5 సం॥లు లాప్స్ అయిన పాలసీలను పునరుద్దరించాలని, ఏజెంట్ల గ్రాట్యుటీ పెంచాలని పోస్టర్ల ప్రింట్ విధానం రద్దు చేసి సంస్థ కార్యాలయంలోనే ప్రింట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె. మదార్, వెంకన్న, సత్యనారాయణ, రబ్బాని, ఖలీం, మల్లయ్య, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుండి వైభవంగా ప్రారంభం కానున్న

# శ్రీవేట వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**-కోరుకున్న భక్తులకు కొంగుబంగారంగా వాసికెక్కిన వెంకటేశ్వరుడు**

**-భక్తులు జంతుబలిచ్చి మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీ**

**-దేవాదాయశాఖ ఆధ్వర్యంలో జరిగే మొదటి బ్రహ్మోత్సవాలు**

**-8నుండి ప్రారంభమై 14వరకు వారం రోజుల పాటు వైభవంగా జరుగనున్న బ్రహ్మోత్సవాలు**

*గార్ల, అక్టోబర్7 ప్రభాతవార్త:*

రాష్ట్ర నలుమూలల నుండి కోరుకున్న భక్తులకు కొంగు బంగారంగా వాసికెక్కిన గార్ల శ్రీవేటవెంకటేశ్వరస్వామికి ఈనెల 8వతేదీ నుండి 14వతేదీ వరకు వారం రోజులపాటు స్వామివారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించుటకు జిల్లా దేవాదాయ ధర్మదామశాఖ కార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత, ఆలయకమిటీ సన్నాహాలు చేశారు. గార్ల పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలోని మర్రిగూడెం సమీపంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేటవెంకటేశ్వరస్వామికి ప్రతిఏటా అశ్వీయుజ మాసంలో వారంరోజుల పాటు బ్రహ్మోత్సవాలు ఎంతో అట్టహసంగా జరుపడం ఆనవాయితీగా వస్తోంది. ఆలయంతోపాటు కళ్యాణమండపం, ఆలయ ప్రాంగణం, ప్రక్కనే వెలసిన శివాలయం, అంతా రంగు రంగులతో అలంకరించారు.

స్వామివారి పురాణ చరిత్ర తెలుసుకుందాం:

స్వామివారి చరిత్ర వివరాల ప్రకారం.... తిరుమల తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామి స్వయంగా వేటకోసం ఈప్రాంతానికి విచ్చేసి అవతరించినట్లుగా పూర్వీకులు చెబుతుంటారు. నాడు స్వామి వేటకోసం వచ్చి చేతబూనిన ఆరు అడుగుల కత్తిని ఆలయానికి అభిముఖంగా ప్రతిష్టించబడి ఇక్కడే భక్తులు మేకలు, కోళ్ళు గొర్రెలను బలిచ్చి మొక్కులు తీర్చుకుంటారు. జిల్లాప్రాంత మంతా ప్రసిద్ధి గాంచిన శ్రీవెంకటేశ్వరస్వామి నేడు రాష్ట్రనలుమూలలా నుండి భక్తులు వస్తు కోరిన కోర్కెలు తీరినందుకు మొక్కులు తీర్చుకుని జాతర చేస్తున్నారు. కాకతీయుల కళానైపుణ్యంతో ఆపూర్వమైన దేవాలయాన్ని నిర్మించారు. సుందర మూర్తులైన శ్రీవెంకటేశ్వరస్వామితోపాటు శ్రీదేవి, భూదేవి ఉత్సవ విగ్రహాలు భూపాల్ పట్టణం లోని ఒంటి మీసం తోటలో లభ్యంకాగా అక్కడ నుండి పోరుగు మండలమైన డోర్నకల్ సమీపం లోని అమ్మపాలెం గ్రామానికి చెందిన మల్లం గోపయ్య, మల్లంనరసయ్య లు గార్లకు తరలించి ఇక్కడ ప్రతిష్టించారు. నాటి నుండి నేటి వరకు వంశపార్యంగా అదే కుటుంబానికి చెందిన వారు స్వామి వారి కళ్యాణానికి తలంబ్రాలు తీసుకొని వస్తారు. అంతేకాకుండా కళ్యాణం అనంతరం స్వామి వారు అమ్మపాలెం గ్రామంలోనే మూడు రోజులు గడుపుతాడు అందుకే అమ్మపాలెం గ్రామ అల్లుడుగా స్వామి వారిని చెప్పుకుంటారు. అంతేగాక ఈదేవాలయం ప్రాంగణంలో శివాలయం సహితం వెలసింది. శివకేశవులు వెలసిన పుణ్యక్షేత్రంగా తీరునాళ్ళ ఉత్సవాలను సంబరంగా జరుపుతారు. అఖిలాండ కోటి బ్రహ్మండ నాయకుడిగా ఆపదమొక్కులు తీర్చె గార్ల వేట వెంకటేశ్వరుడి చరిత్ర ప్రసిద్ధి గాంచింది.

5వందల సంవత్సరాలకు పూర్వం ఈ ప్రాంతానికి చెందిన రామాయణం వంశానికి చెందిన వెంగళయ్య అనే చాత్తాద వైష్ణవుడు వెంకటేశ్వరస్వామి భక్తుడు కావడం నిత్యం స్వామివారిని స్మరించుకు ంటు ఉండేవాడని, వేటమార్గాన వచ్చిన స్వామి ఆయన భక్తిభావానికి మెచ్చి రాత్రిపూట కలలోకి వచ్చి ఇక్కడ తనకొక ఆలయాన్ని నిర్మించి నిత్యధూపదీప నైవేద్యాలతో ఆరాధించాలని ఆజ్ఞాపించాడు. ఈవిషయమై వెంగళయ్య గార్లకు చేరుకొని గ్రామపెద్దకు తెలుపగా పకపక నవ్వి నీకు స్వామి వారు కలలో కనబడి దర్శనమిచ్చి ఆలయం నిర్మించమని చెప్పాడాని అవహేళన చేశాడని, మరుసటి రోజు ఆగ్రామ పెద్దకు స్వామివారు కలలో కనిపించి నాభక్తుడు వెంగళయ్యను అవమానిస్తావని వెండి బెత్తంతో గట్టిగా వీపుపై బాది నీకు ఇదే శిక్షని మాయమవుతాడు. తెల్లవారు జామునే గ్రామపెద్ద వెంగళయ్య కలసి విషయాన్ని తెలిపి మర్రిగూడెం వైపుగా ఇద్దరు బయలు దేరి నడుస్తుండగా మార్గ మద్యలో ఓశిలపై గోవు పాదం అచ్చు ప్రత్యక్షం కాగా అంతలోనే ఒక మహావెలుగులు చిమ్మి బండరాయి పగిలి స్వామివారి ప్రతిరూపం వెలుగులతో మెరిసి జువ్విచెట్టు దగ్గర శిలాగా మారి అవతరించినట్లు పురాణం తెలుపుతుంది.

క్రీ.శ.1529 లో గ్రామపెద్దలు కలిసి దేవాలయాన్ని నిర్మించినట్లుగా చారిత్రక ఆధారల ద్వార తెలుస్తోంది. శివకేశవులు కొలువైన మర్రిగూడెం వెంకటేశ్వరస్వామి దేవాలయంలో తిరుపతి బ్రహ్మోత్సవాలు అనంతరం ఇక్కడ ఉత్సవాలను సంప్రదాయంగా వైభవ ంగా నిర్వహిస్తారు.

**బ్రహ్మోత్సవాలలో స్వామివారికి జరిపే నిత్యపూజా కార్యక్రమాలు:**

ఈనెల 8వతేది శనివారం సాయంత్రం4గం.లకు ఉత్సవ మూర్తులు గార్లనుండి మేళతాళాలు, సన్నాయివాయిద్యాల నడుమ అలంకరించిన ప్రత్యేక రథంపై స్వామివారు మర్రిగూడెంకు బయలుదరుతారు. రాత్రి గం.8లకు విష్వక్సేన ఆరాధన, అంకురార్పణ, వాసుదేవ పుణ్యాహవాచనం, ఋత్విగరణం, అగ్నిప్రతిష్ట, యాగశాల ప్రవేశంతో బ్రహ్మోత్సవాలను ఘనంగా ప్రారంభమవుతాయి. 09వతేది ఆదివారం ఉ.గం. 8.05ని.లకు కలశ తీర్థం, 11గం.లకు ద్వజారోహణము, గరుడముద్ద. మద్యాహ్నం గం.1 నుండి సాయంత్రం 3గం.లవరకు స్వామివారికి గరుడసేవలు నిర్వహించబడును. సాయంత్రం గం.4.05లకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి తిరుకళ్యాణోత్సవము. అనాదిగా అమ్మపాలెం వాస్తవ్యులు మల్లం వారి వంశీకులు మల్లం వెంకటనారాయణ దంపతులు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించుచున్నారు. 10వతేది సోమవారం ఉ.గం. 8లకు నిత్యహవన, బలిహారణములు, రాత్రి గం.8.05లకు హనుమంతవాహన సేవ. 11వతేది మంగళవారం ఉ.గం. 8లకు నిత్యహవన, బలిహరణము, రాత్రి గం.8.05లకు సదస్యం, గరుడవాహన సేవ, 12వతేది బుధవారం ఉ.గం 8లకు నిత్యహవన, బలిహరణములు, మద్యాహ్నం గం.1ల నుండిసాయంత్రం గం3ల వరకు స్వామివారి గరుఢసేవ తీయబడును. సాయంత్రం గం.4.05లకు తెప్పోత్సవం, రాత్రి గం.8.05లకు హంసవాహన సేవ, 13వతేది గురువారం ఉదయం గం.8లకు, నిత్యహవన, బలిహరణము, సాయంత్రం గం.5.05లకు పార్వేట, ఆశ్వవాహన సేవ, రాత్రిగం.8.05లకు పూర్ణాహూతి, 14వతేది శుక్రవారం ఉదయం గం.8.05లకు దోపోత్సవం, 10గంటలకు శ్రీచక్రస్నానం, రాత్రి గం.7లకు నాగబలి, శ్రీపుష్పయాగం, ద్వాదశారాధనలు, ద్వాదశసేవలు, ద్వజాఅవరోహణం, మూకబలి తదితర నిత్యకార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగుస్తాయి. 15వతేదీ శనివారం సాయంత్రం 4గం.లకు ఉత్సవమూర్తులు గార్లకు తిరుగు ప్రయాణం జరుగును. ఈ ఉత్సవాలకు ఈయేడాది సన్నాహాలు పూర్తి చేశామని జిల్లా దేవాదాయ దర్మదాయ శాఖ కార్యనిర్వహణాధికారిని నందనం కవిత, ఆలయ కమిటి చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, ఉపాద్యక్షులు బూడిదరాణి, ప్రధానకార్యదర్శి మాళోత్ రమేష్, కార్యవర్గసభ్యులు మేకల వెంకటేశ్వర్లు, మల్లం పరీక్షన్ నరేందర్ తెలిపారు. ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల, నలుమూలల నుండే గాక వరంగల్, నల్గొండ, హైదరాబాద్ ఇతర జిల్లాలకు చెందిన వందలాది మంది భక్తులు ఈబ్రహ్మోత్సవాలకు తరలివస్తారు. ఖమ్మం నుండి లింగాల, పొన్నేకల్లు, పుల్లూరు, వయా మర్రిగూడెం మీదుగా గార్లకు బస్సు సౌకర్యం కలదని, గార్ల నుండి మర్రిగూడెం దేవాలయం వరకు ఆటో వాహన సౌకర్యం కలదు. భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ఆలయ కమిటీ పర్యవేక్షిస్తుందని, భక్తులు మాస్కులు తప్పని సరిగా ధరించి ఈ బ్రహ్మోత్సవాలలో పాల్గొని కోరిన కోర్కెలు తీరిన మొక్కులను తీర్చుకొని గార్ల వేటవెంకటేశ్వరస్వామి కృపకు పాప్తులు కాగలరని దేవాదాయశాఖ కోరారు.





# తొర్రూరు వార్త

## బడుగు జీవుల ఆశాజ్యోతి ఎస్ఆర్ శంకరన్

*మహబూబాబాద్, అక్టోబర్ 07, ప్రభాతవార్త:*

అట్టడుగు వర్గాల అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన ఐఏఎస్ అధికారి ఎస్ఆర్ శంకరన్ అని గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఎర్రయ్య



అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో ఐఏఎస్ అధికారి శంకరన్ 12వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల వద్దకు పాలన అంటే ఎలా ఉంటుందో ఆచరణలో చేసి చూపించిన గొప్ప వ్యక్తి అని తమిళనాడు రాష్ట్రంలో జన్మించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ శాఖలలో పనిచేస్తూ ఎంతోమంది అధికారులకు ఆదర్శంగా పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచన చేయడమే కాకుండా ప్రభుత్వ పథకాలు వారికి అందేవిధంగా చూసిన వ్యక్తి శంకరన్ అని అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి ఆశయ సాధన కోసం బాధ్యతగా ముందుగా సాగాలని అంతేకాకుండా దళిత ఆదివాసి సంక్షేమాభివృద్ధికి ఏ రకమైన నిర్ణయాలు తీసుకొని అమలుచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాగసాగర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 75రోజులుగా కొనసాగుతున్న విఆర్ఏల సమ్మెదీక్ష

*గార్ల, అక్టోబర్7 ప్రభాతవార్త:*

నిరాశ చెందకుండా అంకుటిత దీక్షతో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు విఆర్ఏలు చేపట్టిన సమ్మెదీక్ష శుక్రవారానికి 75రోజులకు చేరుకుందని, ఇప్పటికి ప్రభుత్వం చలించకపోవడం విడ్డూరంగా ఉందని సిఐటియు జిల్లా నాయకులు ఎం.గిరిప్రసాద్, గిరిజన సంఘం జిల్లా నాయకులు భూక్య హరినాయక్ అన్నారు. శుక్రవారం సంఘాల ఆద్వర్యంలో దీక్షశిభిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపి దీక్షలో కూర్చోన్నారు. పట్టువీడని విక్రమార్కుడిలా పట్టుదలతో ఐక్యంగా దీక్షకొనసాగించడం పట్ల విఆర్ఏలు ఏలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నారో అర్థం అవుతుందని, కాని ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడ లేకపోవడం విఆర్ఏల పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం ప్రేమ ఉందో అర్థం చేసుకోవాలన్నారు. అర్హత ప్రకారం పదోన్నతులు కల్పించాలని, నాలుగో తరగతి ఉద్యోగులగా గుర్తించాలని, పేస్కేల్‌ను అమలు చేయాలని, కెసిఆర్ విఆర్ఏలకు ఇచ్చిన హామీలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో విఆర్ఏల సంఘం నాయకులు వెంకన్న, వీరన్న, వెంగళరావు, మౌనిక, కాంతమ్మ, సులోచన, నాగరాజు, శ్రీను, తదితరులున్నారు.



## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడి జన్మదిన వేడుక

**గూడూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

కాంగ్రెస్‌పార్టీ గూడూరు బా ్లక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, స్థానిక మేజర్ పంచాయతి సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ మండలశాఖ, యూత్ కాం గ్రెస్ మండలశాఖల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గూడూరులోని పార్టీ కార్యాలయం వద్ద, మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో వేరు వేరుగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో రమేష్‌నాయక్ బర్త్‌డే కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన కాం గ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు రమేష నాయక్‌కు బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మండలపార్టీ అధ్యక్షుడు కత్తి స్వామి, కార్యదర్శి బీరం శ్రీపాల్‌రెడ్డి, మైనారిటీసెల్ రాష్ట్రనాయకుడు యాకుబ్‌పాషా, మండలయూత్ అధ్యక్షుడు చంటి స్వామి, స్థానిక ఉపసర్పంచ్ శివరా త్రి సంపత్, బ్రాహ్మణపల్లి సర్పంచ్ పూనెం యాకయ్య, యూత్ జిల్లా నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్, టౌన్ అధ్యక్షుడు రసూల్, వాంకుడోతు కొమ్మాలు, కన్నెబోయిన వెంకన్నలతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పట్టణానికి చెందిన పలువురు సర్పంచ్ రమేష్‌నాయక్‌ను వేరువేరుగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## ఐఎఎస్ అధికారి శంకరన్ చిరస్మరణీయుడు

**గూడూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

గిరిజనుల అభివృద్ధి కోసం నిరంతరం తపించి ఐటిడిఎల ఏరా ్పటుకు కృషి చేసిన దివంగత ఐఎఎస్ అధికారి శంకరన్ చిరస్మరణీయుడని, గిరిజన జాతికి ఆరాధ్యుడని ఆదివాసీ టీచర్ ్స అసోసియేషన్ మండల అధ్యక్షుడు ముయ్యబోయిన వెంకన్న అన్నారు. శంకరన్ 12వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని కొమురభీంనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దళిత, గిరిజనుల అభివృద్దే లక్ష్యంగా పని చేసిన శంకరన్ ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాలను రూపొందించడానికి, ఎస్సీ,ఎస్టీ కార్పోరేషన్లు, సాబ్‌ప్లాన్‌ల రూపకల్పనకు కృషి చేసారన్నారు. తన కర్తవ్యమే దైవంగా భావించిన శంకరన్‌కు ఆయన అందించిన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం పద ్మభూషణ్ అవార్డుకు ఎంపిక చేయగా దానిని ఆయన సున్నితంగా తిరస్కరించారని అన్నారు. మానవతావాదిగా కొనసాగిన శంకరన్ 1957 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన అధికారి కాగా తన పదవికి న్యాయం చేసే విధంగా పని చేసి 2010 అక్టోబర్ 7న ఈ లోకాన్ని విడిచివెళ్లాడని, ఆయన అందించిన సేవలు గుర్తు చేసుకోవడం మానవ ధర్మమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎటిఎ జిల్లా ఉపాధ్యక్షుడు కొట్టెం వీరస్వామి, మద్దెల రమేష్ పాల్గొన్నారు.



## చంద్రుతండాను గ్రామపంచాయతి చేయాలి

**కేసముద్రం, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

మండలంలోని వెంకటగిరి సమీపంలోని చంద్రుతండాను గ్రామపంచాయతిగా ఏర్పాటు చేయాలని ఆ తండావాసులు డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు ఉపసర్పంచ్ భూక్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్ర వారం నుండి రిలే నిరహార దీక్షలు చేపట్టారు. గ్రామపంచాయతిగా ఏర్పాటు చేసేందుకు చంద్రుతండాకు తగిన అర్హతలు ఉన్నాయని, ఈ ప్రాంతవాసుల ప్రయోజనవ దృష్ట్యా నూతన గ్రామపంచాయతి ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ దీక్షల ప్రారంభ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లాకావత్ అశోక్, భాస్కర్, సంతోష్, వెంకన్న, గంగయ్య, రమేష్, సూక్య పాల్గొన్నారు.




## ఈ నెల 10న శ్రీవేంకటేశ్వర, సాయిబాబా ఆలయాల హుండీల లెక్కింపు

**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని అతిపురాతనమైన ఆలయం శ్రీవేంకటేశ్వరాలయం ఆలయ హుండీలను లెక్కించనున్నట్లు ఆలయ ఈఓ విక్రమ్ తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 2గంటలకు దేవాదాయ, ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో హుండీ లెకి ్కంపు ఉంటుందని, ఈ లెక్కింపు భక్తులు హాజరు కావాలని సూచించారు. అలాగే స్థానిక షిర్డీ శ్రీసాయిబాబా భక్త సమాజం ఆధ్వర్యంలో ఈ నెల 10న దేవాలయ మండపంలో హుండీలను విప్పి లెకి ్కంచనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు చిద్రాల భూమయ్య తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మత్తుల దృష్ట్యా మధ్యాహ్నం 3గంటల నుండి 5గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగు తుందని ఏఈ శ్యామ్ తెలిపారు. విద్యుత్ అంతరాయనికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## వర్షాలకు కూలిన ఇండ్లు

**చొప్పదండి ప్రబాతవార్త:**

మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామ అనుబంధ గ్రామము మల్లన్నపల్లిలో గురువారం రాత్రి కురిసిన వర్షాలకు రెండు ఇండ్లు కూలిపోయాయి. ఈ మేరకు బండారి కనుకయ్య, భక్తు నారాయణల ఇండ్లు వర్షానికి కూలినాయి. మండల తహసీల్దార్ మోఖాపై విచారణ చేసి ఆర్థిక సహాయం అందించాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

## పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి

### -జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్

**చొప్పదండి ప్రబాతవార్త:**

నూతనంగా నిర్మిస్తున్న పార్లమెంట్ భవనానికి డా. బి.ఆర్. అంబేద్కర్ పేరును పెట్టాలని జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బి.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి ప్రపంచంలోనే మంచి గుర్తింపు ఉందని అన్నారు. దళిత సామాజిక వర్గాలతో పాటు సమాజంలోని అన్ని వర్గాలకు సమన్వయం చేసిన మహానుబావుడు డా. బి.ఆర్. అంబేద్కర్ అని అన్నారు. దళిత జాతిలో పుట్టి ప్రపంచం గర్వించదగిన రీతిలో కీర్తిని గడించారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పెరు పేట్టాలని అన్నారు. ఆయన సేవలను గుర్తించి పేరు పెట్టాలని లేకుంటే దళిత సంఘాల ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.






## విద్యుత్ ఎఇగా భాద్యతలు చేపట్టిన అమ్ములు

**గూడూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

మండలంలోని అయోధ్యాపురం విద్యుత్ సెక్షన్ నూతన ఎఇగా కొండేటి అమ్ములు శుక్రవారం భాధ ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎఇగా పని చేసిన చిరంజీవి నెక్కొండ మండ లానికి బదిలీపై వెళ్లగా అమ్ములు అతని స్థానంలో బదిలీపై వచ్చారు. గూడూరు విద్యుత్ ఎడిఇ కవితకు తన జాయినింగ్ రిపోర్టు అంద జేసారు. కాగా శుక్ర వారం అయోధ్యాపురం ఎఇగా విధుల్లో చేరిన అమ్ము లు బదిలీపై వెళుతున్న ఎఇ నుండి చార్జి తీసుకున్నారు. సెక్షన్ విద్యుత్ సిబ్బంది నూతన ఎఇకి స్వాగతం పలికారు.



## నూర్‌భాష సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నిక

### శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల పట్టణ నూర్‌భాష(దూదేకుల)సంక్షేమ సంఘం నూతన



కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఈ నెల 9వ తేదినా నిర్వహింస్తున్న పట్టణ నూర్బాషా సంక్షేమ సంఘ ప్రమాణ స్వీకారానికి హాజరు కావాలని ఆహ్వా నాన్ని అందజేశారు.ఈ సందర్బంగా నూర్బాష సంక్షేమ సంఘం అధ్య క్షులు అబ్దుల్ అజీమ్,నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్‌కెఎన్‌ఆర్ గ్రౌండ్‌కు హైమాస్ లైట్ ఏర్పాటుకు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆదేశం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

ఎస్‌కెఎన్‌ఆర్ వాకర్స్ అసోసియేషన్,15 వార్డు కౌన్సిలర్ మల్లిఖార్జున్ ఆధ్వర్యంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి ఎస్‌కెఎన్‌ఆర్ గ్రౌండ్‌లో హైమాస్ లైట్ ఏర్పాటు గురించి విన్నవించడం జరిగింది.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే హైమాస్‌లైట్‌ను వెంటనే ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అడగగానే స్పందించిన ఎమ్మెల్యే వాకర్ సభ్యులందరు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్ర నర్సయ్య,లక్ష్మారెడ్డి ,శ్రీనివాస్, గంగాధర్,ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఇవాళ విధ్యుత్ అంతరాయం

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

జగిత్యాల పట్టణ సబ్‌స్టేషన్ విద్యానగర్‌లో మెయింటేన్స్ దృష్ట్యా జగిత్యాల టౌన్-2 సెక్షన్ పరిధిలోని విద్యానగర్,సంతోషనగర్,మిసిన్ కాంపౌండ్,హనుమాన్‌వాడ,పోచమ్మవాడ,నుతారిపేట,గంజ్ ఏరియా,బ్రాహ్మణవాడ,ఓల్డ్ బస్టాండ్ ఏరియా గొల్లపల్లి రోడ్,శంకులపల్లి ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని,వినియోగధారులు సహకరించగలరని విద్యుత్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# రామప్పను దర్శించుకున్న మంత్రి సత్యవతి రాథోడ్

**బిఆర్‌ఎస్‌తో దేశంలో పెను మార్పులు**
**సిఎం కేసిఆర్ పేరున అర్చన, అభిషేకాలు**
**సిఎం కేసిఆర్ తోనే భారతదేశం అభివృద్ధి**
**గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్**



**ములుగు, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** సిఎం కేసిఆర్ ఏర్పాటు చేసిన బిఆర్‌ఎస్ పార్టీతో దేశంలో పెనుమార్పులు సంభవించనున్నాయని స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని శుక్రవారం కుటుంబ సమేతంగా సందర్శించారు. అలయ పూజారులు మంత్రికి పూర్ణకుంభ స్వాగతం పలికి రామలింగేశ్వరుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయానికి చెందిన గైడ్‌లు గోరంట్ల విజయ్, వెంకటేష్‌లు రామప్ప గుడి శిల్పకళా విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం కేసిఆర్ పెట్టిన భారత రాష్ట్ర సమితి తోనే దేశాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. బిజెపి, కాంగ్రేస్ పార్టీలకు జాతీయ స్థాయిలో పోటీని ఇవ్వగల ఏకైన పార్టీ బిఆర్‌ఎస్ అని ఆమె పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపి సర్కారు మత విద్వేశాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య చిచ్చుపెడుతూ రాజకీయ పబ్బం గడుపుతుందని ఆమె తెలిపారు. ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న బిజెపిని తరిమి కొట్టే శక్తి కేసిఆర్‌కు మాత్రమే ఉందని అన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్న కేంద్ర బిజెపికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు దేశ ప్రజలందిరికీ అందించడమే లక్ష్యంగా బిఆర్‌ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు సిఎం కేసిఆర్ పనిచేయనున్నారని వివరించారు. దేశంలోని వ్యవసాయ రంగాన్ని గాడిలో పెట్టడానికి సిఎం కేసిఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. దేశంలోని పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం కేసిఆర్ తపించిపోతున్నారని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు, దేశ ప్రజలు కేసిఆర్‌కు అండగా ఉండి కుల, మత రాజకీయాలు చేసే పార్టీలకు చరమగీతం పాడాలని మంత్రి కోరారు. రామప్ప రామలింగేశ్వరుడి ఆశీస్సులు కేసిఆర్‌కు ఎల్లవేళల ఉండాలని మంత్రి సత్యవతి రాథోడ్ కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ పర్సన్ అంగోత్ బిందు, ములుగు ఏఎస్పీ సుధీర్ ఆర్ కేకాన్, టిఆర్‌ఎస్ నాయకులు పోరిక గోవింద్ నాయక్, వెంకటాపూర్ టిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణీల ఫోన్ కాల్‌కు స్పందించిన డిఎంఅండ్‌హెచ్‌ఓ

## సోమ,బుధ,శుక్ర వారాల్లో గర్భిణీ స్త్రీలకు పరీక్షలు



**ములుగు, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అప్పయ్యకు జిల్లా ప్రధాన ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ స్త్రీలు ఒకరు ఫోన్ చేయగా డా. అప్పయ్య జిల్లా ప్రధాన ఆసుపత్రిని సందర్శించడం జరిగింది. దీనిలో ఈ రోజు ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలను పరీక్షించం ప్రత్యేక వైద్య నిపుణులు గైనకాలజిస్టుల ద్వారా పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఆసుపత్రికి గర్భిణీ స్త్రీలు అధిక సంఖ్యలో పరీక్షల కోసం రావడాన్ని గుర్తించిన డిఎంఅండ్‌హెచ్‌ఓ తాను సైతం స్వయంగా గర్భిణీ స్త్రీలను పరీక్షించి తగిన చికిత్సలు అందించడం జరిగింది. అనంతరం జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ తో అధిక సంఖ్యలో వస్తున్న గర్భిణీ స్త్రీలను ఉద్దేశించి మాట్లాడుతూ వారంలో సోమ, బుధ, శుక్ర వారం మూడు రోజులు గర్భిణీ స్త్రీలను ఇద్దరు గైనకాలజిస్టులు ప్రత్యేక వైద్య నిపుణుల ద్వారా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. అనంతరం అవుట్ పేషంట్ రిజిష్టర్‌లను పరిశీలించారు. ఐదుగురు డాక్టర్లు ఔట్ పేషంట్‌లో సేవలందిస్తున్నారు. తరువాత డిస్పెన్సరీలో మందులు వితరణ జరుగు విధానాన్ని పరిశీలించారు. మందుల నిల్వలు అత్యవసర మందులు మొదలైన వాటిపై అక్కడ డ్యూటీలో ఉన్న ఫార్మసిస్టులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.

# గ్రూప్-1 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** గ్రూప్-1 పరీక్షాకేంద్రాలలో పరీక్ష రాసే అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా అన్నిసౌకర్యాలు ఏర్పాటుచేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని ఆర్యభట్ట హైస్కూల్, జనగామ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో ఏర్పాటు చేయనున్న గ్రూప్-1 పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్ సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు. స్కూల్‌లో తరగతి గదులను పరిశీలించి గదుల పట్ల సంతృప్తి వ్యక్తంచేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన జిల్లాలో నిర్వహించే గ్రూప్-1 పరీక్షలకు 14కేంద్రాల్లో 3,410మంది హాజరవుతున్నందున పరీక్షల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలన్నింటిలో గాలి, వెలుతురు వచ్చే గదులనే ఎంపిక చేయాలన్నారు. గర్భిణీ మహిళలు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. అన్నిపరీక్షా కేంద్రాలలో ప్రధానంగా సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు నిర్వహణ ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలన్నారు. ప్రతీ కళాశాలలోనూ పరీక్షలు రాసే అభ్యర్థుల సెల్‌ఫోన్లు, వాచీలు, ఇయర్‌రింగ్స్, ఇతర వస్తువులు బ్యాగులు భద్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, జిల్లా విద్యాశాఖ అధికారి రాము, ఆర్యభట్ట పాఠశాల కరస్పాండెంట్ సురేష్‌చంద్ర భరత్, జనగామ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, కలెక్టర్ కార్యాలయం ఏవో మస్తాని, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఆన్‌లైన్ విధానం ద్వారా పోడు భూముల సమస్యలు పరిష్కరించాలి : కలెక్టర్

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** పోడు భూములకు సంబందించిన ఆన్లైన్ దరఖాస్తులను ప్రత్యేక యాప్ ద్వారా నమోదు చేసి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు ఆదేశించారు. శుక్రవారం నాడు కలెక్టర్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఫారెస్ట్, రెవిన్యూ, పంచాయతీ గిరిజన శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోడు భూములను పరిష్కరించుటకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. అటవీ సంపదను కాపాడుకోవడంతో పాటు, భవిష్యత్తులో అటవీ భములు ఆక్రమణకు గురి కాకుండా సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి పోడు భూముల పట్టాలు అందించి హక్కు కల్పించేందుకు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. వాస్తవంగా పోడు భూములు చేసుకున్న వారికి అన్యాయం జరగకుండా చూడాలని, ఇప్పటి వరకు పోడు భూములలో వ్యవసాయం చేసుకుంటున్న వారికి న్యాయం చేస్తూనే ఇక మీదట అటవీ భూములు అన్యాక్రాంతం కాకుండా అరికట్టేందుకు అటవీ రెవిన్యూశాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.

అటవీ భూముల సమస్యలను పరిష్కరించుటకు సులభతరమైన ప్రత్యేకంగా యాప్‌ను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని కార్యచరణ ప్రణాళికలో భాగంగా శాయంపేట మండలంలో 5 గ్రామ పంచాయతీలలో కాట్రపల్లి, గంగిరేణిగూడెం, సాధనపల్లి, నూర్జహాన్‌పల్లి, సూర్యనాయక్‌తండాలను అవాసిత ప్రాంతాలను గుర్తించి కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ ఆవాసిత ప్రాంతాల్లో 777 క్లైయిమ్స్ ఆన్లైన్‌లో వచ్చాయని అన్నారు. పోడు చేసుకున్న సమగ్ర వివరాలు భూముల కొలతల వివరాలు ఎటువంట పొరపాటులకు తావులేకుండా క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఈ యాప్ హ్యాబిటేషన్ వారిగా డేటా ఫారెస్ట్ డేటా ఒకే విధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు. యాప్‌లో నిర్దేశించిన సమయం లోగా నమోదు చేయాలని అన్నారు. ఈ యాప్ వినియోగంపై పవర్ ప్రజెంటేషన్ ద్వారా పంచాయతీ సెక్రటరీలకు అవగాహనను అధికారులు కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్డీవో వాసుచంద్ర, ఏడి సర్వేలాండ్ ప్రభాకర్, డీపీఓ జగదీష్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రమీల, వీఆర్‌వోలు సదానందం, బిక్షపతి, రెవిన్యూ ఫారెస్ట్ సర్వే ల్యాండ్ పంచాయతీరాజ్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రూపు I పరీక్షలకు పకడ్భందీగా ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ కె. శశాంక**



**మహబూబాబాద్, ప్రభాతవార్త:** ఈ నెల 16 నుండి జరగనున్న గ్రూపు 1 పరీక్షలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా పరీక్షా కేంద్రాలలో ఈ నెల 10 లోపు పకడ భ్ందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్, అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్‌లతో కలిసి అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ మార్గదర్శకాలను క్షుణ్ణంగా అర్థం చేసుకొని ఎటువంటి లోటుపాటు జరగకుండా పూర్తి బాధ్యతతో తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో 4058 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్న నేపథ్యంలో 15 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఇందులో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో 13, తొర్రూరు డివిజన్ కేంద్రంలో 2 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మాట్లాడుతూ పోలీస్ అధికారులు పరీక్షా కేంద్రాలను ముందస్తుగానే సందర్శించి బందోబస్తు ఏర్పాటుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఆర్డీవోలు కొమురయ్య, రమేష్, డిఎస్పీ రఘు, తదితరులు పాల్గొన్నారు.

# మేడిగడ్డ బ్యారేజీ వద్ద పటిష్ట భద్రత..

## మావోయిస్టుల కదలికల నేపథ్యంలో వాహన తనిఖీలు

**పలిమెల, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేడిగడ్డ బ్యారేజీ వద్ద పలిమెల ఎస్ఐ కె.అరుణ్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి పటిష్ట భద్రతను నిర్వహిస్తున్నారు. జిల్లా సరిహద్దు ప్రాంతలైన పలిమెల మండలంతో పాటు మేడిగడ్డ బ్యారేజీ వద్ద వాహనాల తనిఖీలను క్షుణ్ణంగా నిర్వహిస్తూ వాహన పత్రాలను సరి చూడడంతో పాటు వారి పూర్తి వివరాలను సేకరిస్తున్నారు. మావోయిస్టు కదలికలు ఉన్న ప్రాంతం, రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు నిత్యం తనిఖీలు చేపడుతున్నారు. ఈసందర్భంగా ఎస్ఐ అరుణ్ మాట్లాడుతూ..మావోయిస్టుల కదలికలు ఉన్న నేపథ్యంలో ప్రజలు ఎవరూ కూడా ఎవరికి సహకరించ వద్దని సూచించారు. ప్రజలతో మమేకమై పోలీసులు అన్ని రకాల అవగాహన చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ప్రజలందరూ అవగాహనతో ఉండాలని, వాహనాలు నడిపేటపుడు అన్ని పత్రాలను ఉంచుకోవాలన్నారు. కొత్త లేదా అనుమానిత వ్యక్తులకు సహకరించ వద్దని అలాంటి వారు అగుపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, వారికి తగిన ప్రోత్సహకాలను ఇవ్వడం కూడా జరుగుతుందని తెలిపారు. ఈనిఖీలలో ఎస్సై అరుణ్ వెంట సివిల్ మరియు సిఆర్‌పిఎఫ్ జవాన్‌లు పాల్గొన్నారు.

